ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phones: Editorial—72127 Office—Three Lines—72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం *

మాయిస్చర్ సుగంధపు పౌడర్ అజంటా 50 గ్రా.
అతి రుచికరమైనది ఒక్కసారి వాడండి
AJANTHA NUT 50 SCENTED POWDER
(MFG) The AJANTHA NUT CO. Rahim Pura, HYDERABAD-6 (AP)
PHONE: 55552
జిల్లాలలో ఏజంట్లు కావలెను

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

22 క్యారెట్ బంగారు కవరింగ్ వేయబడినవి. భారతీయ దేశమందే గాక విదేశీ మహిళలు కూడా శారదా ఆభరణములు ధరించండి
ఫోన్ నం. 243. గ్రామ్ శారదా గోల్డ్
శారదా గోల్డు కవరింగ్ వర్క్స్, విజయవాడ.
చంగలపుడి నం. మచిలీపట్నం-2, A.P.

నంపుటి : 10 సంచిక 245 * సికిందరాబాద్ 9—6—1970 మంగళవారం * 6 పేజీలు : 12 పైసలు

సెప్టెంబర్ మొదటివారంలో అలీనరాజ్యాల శిఖరాగ్రసమావేశం

పాతపద్ధతిపైనే ఆహ్వానాలు పంపాలని స్థాయీసంఘనిర్ణయం

పోలవరం ఏజెన్సీ ప్రాంతంలో 10మంది నక్సలైట్లు అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 8

గోదావరి జిల్లాలోని పోలవరం ఏజెన్సీ ప్రాంతంలోని గుర్తుపూడి సమీపాన పోలీసులు ఈ నెల 6వ తేదీ రాత్రి పురాది అప్పారావు అనే దళం కాయకుడితో సహా 10 మందిని అరెస్టు చేసారని ఇక్కడకు అందిన అధికార సమాచారంవల్ల తెలిసింది.

వీరిలో ఒక తుపాకిని, ఆరు బల్లాలు, 10 కాటుబాంబులను స్వాధీనం చేసుకున్నారు.

ఈ దళం పోలవరం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ విశ్వనాథ రెడ్డిని హత్యచేసి ఆయన ఇంటిని తగులపెట్టినట్లు తెలిసింది.

కాంబోడియా సభ్యత్వ సమస్యను విదేశాంగ మంత్రులసభ పరిశీలించే ఏర్పాటు

న్యూఢిల్లీ జూన్ 8 (యు ఎన్ ఐ)

అలీనరాజ్యాల శిఖరాగ్ర సమావేశం సెప్టెంబరు నెల మొదటి వారం చివరలో కాని, రెండవ వారం మొదటా కాని జరుగాలని నిర్ణయించడం ప్రారంభమైన అలీనరాజ్యాల స్థాయి సంఘ సమావేశం అభిప్రాయపడింది

శిఖరాగ్ర సభకు తేదీని నిర్ణయించడానికి శిఖరాగ్ర సభకు ఏర్పాట్లు చేయడంలో జాంబియాకు తోడ్పడే నిమిత్తం యీ సాయీ సంఘం నేటి నుండి మూడు రోజులపాటు ఢిల్లీలో సమావేశమౌతున్నది.

1-61 లోను 1964 లోను జరిగిన అలీనదేశాల శిఖరాగ్ర సభకు ఏ ప్రాతిపదికపై దేశాలను ఆహ్వానించారో అదే ప్రాతిపదికపై యీసారి కూడా ఆహ్వానాలు పంపించాలని నిర్ణయించారు. దారుస్సలాంలో జరిగిన సన్నాహక సమావేశం నిర్ణయించిన విధంగా కొలంబోను "పరిశీలకుని" హోదాలో ఆహ్వానించాలని నేటి సమావేశంలో నిర్ణయించారు. పూర్వ సభ్యత్వానికై (బిడాడ్ టొబాగో దేశాలు విజ్ఞప్తిని రాజ్యాంగేతర అభిప్రాయాన్ని పరిగణించాలని నిర్ణయించారు.

కాంబోడియా సమస్య

కాంబోడియా సభ్యత్వ సమస్యను శిఖరాగ్ర సభకు కొద్దిరోజులముందుగా జరిగే విదేశాంగ మంత్రుల సమావేశం నిర్ణయానికి వదలివేయాలనే దారుస్సలామ్ సమావేశ నిర్ణయాన్ని నేడు ధృవీకరించారు.

శిఖరాగ్ర సభకు ముందు అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం రెండు మూడు రోజులపాటు జరుగుతుంది.

జాంబియా రాజధాని లుసాకాలో జరిగే శిఖరాగ్ర సభకు వచ్చే వివిధ దేశాల ప్రతినిధులకు వసతి ఏర్పాటు, రవాణా, కమ్యూనికేషన్ల సౌకర్యాలు, రక్షణ ఏర్పాట్లనుగూర్చి తమ ప్రభుత్వం ఏమి చేస్తున్నదీ జాంబియా ఉపవిదేశాంగమంత్రి కె. సాసా వివరించివచ్చారు.

దారుస్సలామ్ సమావేశానికి 74 దేశాలను ఆహ్వానించారు.

ఇథియోపియా, అల్జీరియా ఇరాక్, యుగోస్లావియా మలేసియా, ఇండోనేషియా, సిరియా, అరబ్ రిపబ్లిక్ మొరాక్కో సెనెగల్, టాంజానియా, యూకా, బుయిండి జాంబియా టాంజానియా, ఇండియా ఈ 16దేశాల ప్రతినిధులు నేటి సమావేశంలో పాల్గొన్నారు.

అలీనదేశాల స్థాయీ సంఘ సమావేశం ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 8 (పి.టి.ఐ)

లుసాకాలో జరిగే అలీన రాజ్యాల శిఖరాగ్ర సభకు ఏర్పాట్లు చేయడానికి ఏర్పాటైన 16 దేశాల స్థాయీ సంఘం తొలిసమావేశం నేడక్కడ జరిగింది.

కతిమాండూ నెలలో దారుస్సలామ్‌లో జరిగిన అలీనరాజ్యాల సన్నాహక సమావేశం యీ స్థాయీ సంఘాన్ని ఏర్పాటు చేసింది.

అలీనరాజ్యాల శిఖరాగ్ర సభ తేదీలను యీ స్థాయీ సంఘం నిర్ణయిస్తుంది.

భారత ప్రతినిధివర్గం నాయకుడు, విదేశవ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ నేటి సమావేశానికి అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

జాంబియా ఉప విదేశాంగ మంత్రి కె. కె. శ్రీ కౌల్ పేరును ప్రతిపాదించారు. పదకొండు దేశాలకుండి ప్రత్యేక ప్రతినిధులు వచ్చారు. ఐదు దేశాల తరఫున భారత దేశంలో ఆయా దేశాల రాయబారులు యీ సమావేశంలో పాల్గొంటున్నారు.

రాష్ట్రపతి వి. వి. గిరి జెనీవా పయనం

న్యూఢిల్లీ జూన్ 8 (యు.ఎన్.ఐ, పి. టి. ఐ)

రాష్ట్రపతి వి. వి. గిరి శ్రీమతి వరాహగిరితో పాటు నేడు ఉదయం జెనీవాకు బయలుదేరివెళ్ళారు. స్విట్జర్లాండు పోలెండు, ఫిన్లాండు దేశాలలో రాష్ట్రపతి జరుపబడ్డ 12 రోజులపర్యటనలో జెనీవా ప్రయాణం మొదటిమజిలీ.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ క్యాబినెట్ మంత్రులు, ఢిల్లీ లెఫ్టినెంటు గవర్నరు ఏ ఎస్ ఝా ఢిల్లీ మేయరు హంపరాచారు ఫ అనేకమంది హాజరై మెట్టు పట్టులు, వీడ్కోలు కార్యక్రమాలకు విమానాశ్రయంలో రాష్ట్రపతికి వీడ్కోలు చెప్పారు.

రాష్ట్రపతితో పాటు ఆయన కుమారుడు శంకరగిరి, కోడలు శ్రీమతి మోహినిగిరి, మనుమరు శ్రీమతి వరాహగిరి, సూర్యనారాయణ కూడా వెళ్ళారు.

పెటోలియం రసాయనాల శాఖ మంత్రి డాక్టర్ (శీగుణసేన్ రాష్ట్రపతితో పాటు ప్రయాణం చేస్తున్నారు.

జెనీవా లో రాష్ట్రపతి విధాన కార్యక్రమం అంతర్జాతీయ కార్మిక సంస్థ మహాసభలో ప్రసంగించడం.

జెనీవా చేరిక

జెనీవా, జూన్ 8 (రాయిటర్)

ప్రపంచ కార్మిక సంస్థ వార్షిక సమావేశంలో ప్రసంగించే నిమిత్తం భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడకు చేరుకున్నారు.

సంగువారం నిరసన ఆయన జెనీవాలో ఉంటారు. ఆతరువాత ఆయన స్విట్జర్లాండులో రెండు రోజులపాటు అధికారి పర్యటన ప్రారంభిస్తారు.

మతకలహాలపై అధికార కాంగ్రెస్ వైఖరిపట విమర్శ

ప్రచారాలవల ప్రయోజనం లేదని నిజలింగప్ప వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 8 (పి.టి.ఐ)

కేరళం మతకల్లోలాలకు వ్యతిరేకంగా బాగా ప్రచారం సాగించాలనే ప్రతిపాదనను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్ నిజలింగప్ప వ్యతిరేకించారు.

మతతత్వానికి వ్యతిరేకంగా అన్ని పార్టీలు కలసి ప్రచారం సాగించాలనే అధికార కాంగ్రెస్ ప్రతిపాదనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ నిజలింగప్ప ఇలా అన్నారు.

మత సంబంధమైన సమస్యలకు తక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని కేరళం ఏదో ఒక పార్టీని దుయ్యబట్టటం అల్పసంఖ్యాకులను రెచ్చగొట్టడంవల్ల మతకలహాలను అణచివేయ్యలేరని శ్రీ నిజలింగప్ప అన్నారు.

కేరళం రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం యీ విధంగా వ్యవహరిస్తున్నదని ఆయన విమర్శించారు.

కురూపిరాణి పోటీ

బాజోడ్ జూన్ 8 (యు ఎన్ ఐ)

కేరళ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల మూడవ వారంలో కురూపి రాణి పోటీలు జరుగుతాయి.

ఈ పోటీలో 15 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు వయసు గల స్త్రీ పురుషులు పాల్గొనవచ్చు.

పోటీలో పాల్గొనదలచిన వేదలు చిత్రాలు, భోజన వసతి ఏర్పాటులు కల్పిస్తారు.

అపోలో-11సిబ్బందికి ప్రత్యేక బహుమతులు

న్యూయార్క్, జూన్ 8 (రాయిటర్)

అమెరికా అంతరిక్ష పరిశోధన కేంద్రంలోకు, తొలిసారిగా చంద్రుడు చంద్రమండలంపైకి అడుగిడడానికి దారితీసిన అపోలో- 11 వ్యోమనౌకా యాత్రకు సంబంధించిన విజ్ఞానశాస్త్రాలలో పని చేసినవారికి విశ్వ ప్రత్యేక బహుమతులు ఇచ్చారు.

జాతీయ టెలివిజన్ అప్పు అండ్ సైన్స్ అకాడమీ ఈ బహుమతులను ఇచ్చింది.

కాంబోడియా సమస్య సంప్రతింపుల వల్ల పరిష్కారం కాదు

విదేశీ సైన్యాల తొలగింపు, పోటీ ప్రభుత్వ నిర్మూలన అవసరమని సిహనౌక్ ప్రకటన

హనోయ్ జూన్ 8 (ఎ ఎఫ్ పి)

పెకింగ్‌లో ప్రవాస ప్రభుత్వాన్ని ఏర్పరచుకున్న నిర్వాసిత నాయకుడు సిహనౌక్ కాంబోడియా సమస్యకు సరైన పరిష్కారాన్ని సంప్రతింపులు ఎప్పుడూ ఇవ్వలేవని ఇక్కడ ప్రకటించారు.

సిహనౌక్ మే 25వ తేదీన ఇక్కడి అధికార వ్యాఖ్యానాన్ని వచ్చారు. కాంబోడియా సాపక్షక సమస్యాత్మక పూర్వరంగం వచ్చారని చెప్పుకొనే విదేశీ సైన్యాలు అమెరికన్ మూసలోనూ సిహనౌక్ ఇవ్వనిస్తున్నాయని అని లాన్ నల్ సమాధాన పిల్చుకుంటున్నారు ప్రజలు ప్రతిమటించడం లేదని ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు.

తమ గొరవాన్ని తిరిగి వియత్నాం అధ్యక్షులు టాన్ దక్ థాంగ్ ఇచ్చిన విందులో సిహనౌక్ ప్రసంగిస్తూ లిబర్ ప్రజలు ఎప్పుడూ తమవారిగా లైసుకున్నారని వియత్నాం ప్రజలతో ఈతరాలు తరాలు కలిసికాపాడుతారని నిక్సన్ జాన్సన్ పోలు ఉధాంట్ లటలు పాలోవచ్చి హెచ్చరించారు.

జాతీయ విముక్తిమండలి కాంబోడియాలోని తాత్కాలిక ప్రభుత్వం ప్రతిపాదించిన పది అంశాల కార్యక్రమాన్ని అమలుపరచడం, జనరల్ లాన్ నాల్ ప్రభుత్వాన్ని నిర్మూలించడం విదేశీ సైన్యాలన్నింటినీ పూర్తిగా ఉపసంహరించడంవలనే కాంబోడియాలో శాంతి నెలకొంటుందని నిక్సన్ సిహనౌక్ పునరుద్ఘాటించారు.

సీమ్‌రీప్ విమానాశ్రయం స్వాధీనం

నామ్‌పెన్ జూన్ 8 (రాయిటర్)

ఆగ్నేయ కార్ బాట్‌కు సమీపంలోనున్న సీమ్‌రీప్ విమానాశ్రయాన్ని కాంబోడియా సైన్యాలు తిరిగి స్వాధీనం చేసుకున్నాయని సైనిక ప్రతినిధి ఒకరు తెలిపారు.

నామ్‌పెన్‌కు వాయవ్యంగా 140 మైళ్ళదూరంలో ఉన్న సీమ్‌రీప్ పట్టణాన్ని యుద్ధం ఇంకా విశాల్ కాంగ్ దళాలు చుట్టుముట్టి ఉన్నాయని. విమానాశ్రయంపై కాల్పులను జరపుతున్నాయని తెలుస్తున్నది.

వియత్నాంగ్ దళాలను తరుమగడానికై కాంబోడియా దళాలు సీమ్‌రీప్‌కు వెళ్ళేరోడ్డు మూసివేశాయి. ఈ పరిస్థితిలో వియత్నాంగ్ గెరిలా దళాలతో వియ్యమందుకొంటోడియన్ సైనికులు పోరాడుతున్నారు. నామ్‌పెన్‌కు పశ్చిమంగా వాయవ్యదిశలో 40 మైళ్ళ దూరంలో ఆమ్‌లింగ్ పట్టణం నుండి వియత్నాంగ్ లతిగను వెతికకుండా పన్నాహాలు ప్రారంభిస్తారు.

(వాషింగ్టన్ జూన్ 8 (రాయిటర్)

కాంబోడియాలో అమెరికా దక్షిణ వియత్నామీలు సైనిక చర్యలకు దిగినందున వియత్నాంనుండి అమెరికా సైన్యాల ఉపసంహరణ వేగవంతపరచవలసినదిగా విదేశీవ్యవహారాల కమిటీ సభ్యులు అదరు అలి పాయపడినారు. కాంబోడియా అంతర్యుద్ధం దక్షిణ వియత్నాంసైన్యాలు ప్రస్తుతం వ్యాపించి ఉన్నాయి.

అందువల్ల దక్షిణ వియత్నాంనుండి అమెరికన్ సైన్యాల ఉపసంహరణ వేగవంతమైతే పరిణామం కాగలదని.

థాయ్ సైనిక పటాలానికి అమెరికా ఆర్థిక సహాయం

థాయ్‌లాండ్ దక్షిణ వియత్నాంలో పోరాటానికై తన సైనిక దళాలను పంపించగలదని అమెరికన్ పెద్దలు ఆర్థిక సహాయాన్ని చేస్తున్నది. అమెరికా ఇవ్వ టివరకు ఈ సందర్భంగా 23 కోట డాలరును థాయిలాండ్‌కు ఇచ్చింది. బాంగ్ కాక్‌లో థాయ్‌లాండ్ ప్రధాని తనోమ్ కిత్తికాచోర్న్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంబోడియాలో పోరాటానికై మరిన్ని సైనికులను పంపడం ఇంకా నిర్ణయించలేదని తెలిపారు.

ఆహారపరిస్థితి తృప్తికరంగా ఉన్నట్టు ప్రకటన

(లక్నో జూన్ 8 (పి.టి.ఐ) యు.ఎన్.ఐ)

దేశంలో ఈ ఏడు ఆహార పరిస్థితి పంట్రి పిరంగా ఉన్నదని అధికార కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు.

భువనేశ్వర్ నుండి ఢిల్లీకి తిరిగి వస్తూ విన్న ఇక్కడ దమ్‌దమ్ విమానాశ్రయంలో ఆగినప్పుడు విలేకరులతో మాటాడుతూ శ్రీ జగజీవన్‌రామ్, ఈ పరిస్థితి ఆహారం విషయంలో లోటు ఆపేది ఉండదనీ అయితే ప్రభుత్వం థాయిలాండు బర్మాదేశాల నుండి బియ్యాన్ని బరీదు చేయ్యలేదని చెప్పారు రాష్ట్రాలకు కేటాయించిన కోటాలను తగ్గించడం ఉండదని కూడా ఆయన అన్నారు.

కార్మిక సంక్షేమాన్ని చూడటానికి కాంగ్రెసు సంస్థలో ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించనున్నట్టు శ్రీ జగజీవన్‌రామ్ ప్రకటించారు. ఈ విభాగానికి కార్మిక ఉద్యమంతో సంబంధం వుండదని కేవలం కార్మిక సంక్షేమ వ్యవహారాలనే పని చూడగలదని ఆయన అన్నారు.

జనతా కాంగ్రెసును కాంగ్రెసులో విలీనం చేసుకునే విషయం గురించి అడుగగా ఇప్పుడప్పుడే మీరేదు. అని సమాధానం చెప్పారు.

ఒరిస్సా ప్రభుత్వం సుస్థిరంగా ఉన్నదేనని భావిస్తున్నారా? అని అడిగిన మరో ప్రశ్నకు. ఏ పరిస్థితులో కూడ సభను వాయిదా వేయాలో మీకు తెలుసు కదా? అని జగజీవన్‌రామ్ ప్రశ్నించారు.

సమితినాయకుల ద్వంద్వవిధానంపై పి.వి.నిశిత విమర్శ

హైదరాబాద్, జూన్ 8

తెలంగాణ ప్రజాసమితి నాయకులు ద్వంద్వ విధానాన్ని అవలంబిస్తున్నారని కేంద్ర స్థాయిలో అధికార కాంగ్రెసును బలపరుస్తూ రాష్ట్రంలో పోరాటం పేర ఆందోళన సాగిస్తున్నారని విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు సికిందరాబాదులో అంజలిటాకీస్ సమీపాన బహిరంగ సభలో ప్రసంగిస్తూ విమర్శించారు. ఆంధ్రప్రాంతానికి చెందిన తెలంగాణేతరులను, టీచర్లను తెలంగాణ నుండి బదిలీలు చేసిన తర్వాతే ఇక్కడి విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిగమించవచ్చని ప్రసంగంలో వివరించారు.

ఉపసభ్య మంత్రి శ్రీ జె. వి. నరసింహారావు ప్రసంగిస్తూ తెలంగాణ ప్రజలకు పూర్వం జరిగిన అన్యాయాలను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముప్పుడు అనేక చర్యలు తీసుకొంటున్నదని అన్నారు. విచ్ఛిన్న శక్తుల దుశ్చర్యలను సహించేది లేదని హెచ్చరించారు.

మంత్రి శ్రీ జలగం వెంకట్రావు హెచ్చరించారు ఈ సందర్భంలో ఆయన తెలంగాణ ప్రజాసమితి వల్ల తెలెత్తే కార్యకలాపాలను పేర్కొన్నారు.

శ్రీయుతులు తోడాసు శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ శ్రీ ఎస్. యాదగిరిని ఎమ్మెల్యేలను పోటీగా విజ్ఞప్తి చేశారు. శ్రీ మతి సరోజినీ పుల్లారెడ్డి పందన సమర్పణ చేశారు శ్రీయుతులు కొప్పుల వెంకటరావు, ఎల్. లింగారెడ్డి జి. కేవీకే రావు, పి. ఆర్. కృష్ణ, ఎన్ ఆర్. లింగం తదితరులు ఏర్పాటు చేశారు.

చెన్నారెడ్డిపై ఆరోపణకు మదన్‌మోహన్ ఖండన

ప్రధాని ఇందిరాగాంధీ ముస్లింలను సంతోషపరిచే విధానాన్ని కొనసాగిస్తే ప్రజాసమితి జనసంఘంతో చేతులు

(మిగతా 6 వ పేజీలో)

సాంబయ్య హత్యకేసులో ముగ్గురి అరెస్టు

ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్, జూన్ 8

ప్రజాసమితి కార్యకర్త సాంబయ్య హత్యకేసు సందర్భంగా పోలీసులు ముగురు వ్యక్తులను అరెస్టు చేసారు. మరికొందరిపై సంఘర్షణ జరిపారని తెలుస్తున్నది.

అరెస్టయిన వారిపేర్లు వరప్రసాదరావు సత్యనారాయణ, వెంకటేశం. వీరిని జుడీషియల్ కస్టడీలో రిమాండ్‌కు పంపారు.

ఈ హత్య వ్యక్తిగత శత్రుత్వంవల్ల జరిగినదని, దీని వెనుక రాజకీయ కారణాలు లేవని నగర పోలీసు కమిషనర్ శ్రీ ఆటుస్ సలామ్‌ఖాన్ అన్నారు.

నిజలింగప్పపై గుజ్రాల్ విమర్శ

హనాజీ, జూన్ 8 (పి.టి.ఐ)

పత్రికా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప "వా సమర్థ్యానికి విలువలకు విడాకులు ఇచ్చారని కేంద్ర సమాచార మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ విమర్శించారు.

కేరళం మతకలహాల సమస్యపై ప్రచారం ప్రారంభించడం వల్ల ప్రయోజనం ఉందని శ్రీ నిజలింగప్ప విన్నవించిన ప్రతిపాదనపై వ్యాఖ్యానిస్తు శ్రీ గుజ్రాల్ నేడిలా అన్నారు.

"కాంగ్రెస్‌ను వదలివేసి గానీ శ్రీ నిజలింగప్ప మాలిక విలువలను కూడా వదలివేసారని శ్రీ గుజ్రాల్ అన్నారు.

పోలీసు చౌకీలస్థానే పోలీసు స్టేషన్లు

నగరంలో ప్రస్తుతం పోలీసు చౌకీలు అన్ని సంఘాలలో అన్ని హంగులతో పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేయాలని తాము రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్టు నగర పోలీసు కమిషనర్ నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు. ఏర్పాటు కలహాలు చెలరేగడం కాంతి భద్రతలకు క్లిష్టత ఏర్పడినప్పుడు ఈ చౌకీలకు లాభం లేకపోతున్నదని ఉద్రిక్త ప్రదేశాలు హింతోలుతో ఇట్టి చౌకీలన్ని సాధారణంగా అల్లరులను నివారించేందుకు ఉంటాయని అందువల్ల చౌకీలకు బదులు హంగులతో పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేయడం తగినదని ఆయన అన్నారు.

ట్రాఫిక్ సెల్

ట్రాఫిక్ పోలీసులకు సహాయపడడానికి సివిల్ ఇంజనీర్ అధ్యక్షతలో నగరంలో ట్రాఫిక్ సెల్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించినట్టు నగర పోలీసు కమిషనర్ తెలిపారు. కొత్తగా ఏర్పాటయే ఈ ట్రాఫిక్ కార్యాలయం నగరంలోని ట్రాఫిక్ సమస్యలను గురించి పరిశోధనలు జరుపడమేగాక ట్రాఫిక్ ఐలాండ్‌లను ట్రాఫిక్ లైట్లను ఏర్పాటు చేయాలో రోడ్లను కుదిస్తు చేయాలో ట్రాఫిక్‌కు అవరోధాలు లేకుండా ఎట్టి చర్యలను తీసుకోవాలో పోలీసు శాఖకు సలహాలు ఇస్తుంది.

బొంబాయి ఢిల్లీలలోని పోలీసు కంట్రోల్ రూంల నిర్వహణను పరిశీలించే నిమిత్తం ఇక్కడినుండి కొందరు పోలీసు అధికారులను పంపుతున్నట్టు కూడా పోలీసు కమిషనర్ తెలిపారు.

కాజీపూర్ సర్‌పంచ్ హత్య

ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్, జూన్ 8

మెదక్ జిల్లా కాజీపూర్ గ్రామ సర్‌పంచ్ గాలిరెడ్డిని ఈనాడు కొందరు హత్య చేశారని అధికారికంగా వార్త అందినది.

గాలిరెడ్డి తిలకు తీవ్రంగా గాయాలు తగిలినవి ఆయనను సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చినప్పుడు ప్రాణాలు కోల్పోయారు.

హైదరాబాద్ ఉపఎన్నికను ప్రశాంతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని హామీ

నిషేధాజ్ఞలు విధింపు లాంఛన ప్రాయమేనని పోలీస్ కమిషనర్ వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 8

ఖైరతాబాద్ నియోజకవర్గం అసెంబ్లీ ఉపఎన్నికను ప్రశాంతంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లను చేశారని నగర పోలీసు కమిషనర్ ఆటుస్ సలామ్‌ఖాన్ నేడు ప్రజలకు హామీ ఇచ్చారు.

ఖైరతాబాద్ నియోజకవర్గంలో నిషేధాజ్ఞలు అమలులో ఉన్నా పోటీ పడుతున్న అభ్యర్థులు ప్రచారం చేస్తున్నవారిపట్ల పోలీసు విధి నిషేధాలను కచ్చితంగా పాటించడంలేదని ఆయన తెలిపారు నిషేధాజ్ఞలను ఉల్లంఘించినవారిలో ఎవరిని పోలీసులు అరెస్టు చేయలేదని, స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా ఈ ఎన్నికలను జరిపించడానికి తాము తమ ఉత్తర్వులను అమలుపరచామని నగర పోలీసు కమిషనర్ వివరించారు.

ఎన్నికల సమయంలో అన్ని పక్షాలవారు ఎన్నికల ప్రచారం నిమిత్తం వాడుకునే వాహనాలకు ఇవ్వవలసిన అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఎన్నికల ప్రచారం నిమిత్తం ఎవరికి ఎన్ని వాహనాలు అవసరమైనా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఎన్నికల ప్రచారం నిమిత్తం ఎవరికి ఎన్ని వాహనాలు అవసరమైనా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

(మిగతా 6 వ పేజీలో)

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నూతన శాఖ ప్రారంభోత్సవ
ప్రకటన
కార్యాలయస్థలం
మోండా—సికింద్రాబాద్
తేదీ
రేపు (10-6-1890)
వి.సి. పటేలు, కస్టోడియన్
కె.జి.ఎస్. బానాజీ, చీఫ్ ఏజంట్, హైదరాబాదీ శాఖల గ్రూపు
(A.A.)

విజయవంతమైన 10వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
ఆడదిక్కులుచుట్టుంటే మగమహారాజులచేతి కాళ్లుకూడా పట్టించుకుంటుంది సార్! ఎంతటి వొళ్లినా కొండ దెసుతే!! టాట!
పద్మ తనమాట ఎలా నెగ్గించుకుందో చూడండి.
రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
ధర్మదాత
నాగిరెడ్డి కృష్ణమూర్తి దర్శకుడు సంజీవి
శాంతి, అంజలి, రామా, అశోక్, శ్రీనివాస్, అశోక్
హైదరాబాద్ ఎంపైర్ కూకట్‌పల్లి, సికింద్రాబాద్, విజయవాడ, ఎమ్మెల్సీ, తుపాకులగూడెం

పంచాంగం

మంగళవారం, జూన్ 9

శ్రీ సిద్ధి చాంద్రమాన సౌరాణామ సంవత్సర క్షయ శుక్ల పంచమి మధ్యాహ్నము గం॥ 3-25 నిల పరకు. తదుపరి షష్ఠి, ఆశ్లేష రాత్రి గం॥ 2-04 నిల పరకు తరువాత మఘ నక్షత్రం మధ్యాహ్నం గం. 1-53 నుండి గం. 3-21 నిల పరకు

ఉదయ మధ్యాహ్నములు ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్కూల్స్ లేపన్ కూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహప్రవేశ మందు మార్పులకూ, వ్యాపార సంబంధ విషయములకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు ఏతి ప్రణాళికములకూ శుభము కాదు. వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు కూనులు కొనుటలు చేయుటకు, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్కూల్స్ లేపన్ కూ, బహిరంగ సభలకూ శుభఫలితముల నీయజాలవు

వ్యాపార రంగం:- పండ్ల బంగారములు, స్థాళులు, పప్పు ధాన్యాధి తదితరుగా నుండును. కూలీలు, కూలీగింజల ధర హెచ్చును. ప్రతి జనపదారి ధరి తిరుగు

ఆంధ్ర భూమి

మంగళవారం, 9 జూన్ 1970

క్షీణ రాజకీయాల ఫలితం

హత్య, దోపిడీ, దౌర్జన్యం, రుధిర పాతం,- ఇవన్నీ మన జాతీయ జీవన విధానంలో భాగముగా పరిణమించి, నిత్యకృత్యాలు ఎంత సహజమో, అలాంటి సంఘటనలు కూడా అంతే సహజమని జనావళి భావించే మానవిక పతనం దేశాన్ని ఆవహించింది; ఘోరకృత్యాలు జరగని రోజు లేదు;- దేశంలో ఏదో ఒక చోట, ఒక మూల, దుండగీడుల కార్యకలాపాలు కొనసాగుతునే ఉన్నాయి.

జాతి హృదయం మొరటు వారిందు;- శాంతిభద్రతలను సంరక్షించే పాటవం కేంద్రానికిగాని, ఆయారాష్ట్రాల ప్రభుత్వాలకు గాని, ఎంత వరకూ మిగిలిఉందో తెలియని విషాద స్థితి ఏర్పడింది.

గడచిన శనివారం బెంగాల్‌లోని జల్‌పాయ్‌గురీ జిల్లాలోని "ఝుంమక్‌గ్రామ్"లో [అది గ్రామం పేరు] పది మంది మరణించారు:- 41 మందికి గాయాలు తగిలాయి;- గాయపడిన వారిలో నలుగురి "పితి ప్రమాదకరం"గా ఉంది.

ఏం జరిగింది?- పత్రికల కథనం యిది:- సమారు ఒక వెయ్యి మంది 15 వందల మంది అకస్మాత్‌గా దాడి చేశారు;. కాపాలు, యాటెలు, బరిసెలు, గొడ్డళ్ళు, బందూకులు, ఇత్యాది;- ఆయుధాలతో వచ్చారు;- ఘర్షణ జరిగింది 44 గుడిసెలు దుండగీడులు దహనం చేశారట.

దాడిచేసిన దుండగీడులకు 'మార్క్సిస్టులు' వాయకత్వంవహించారట:- గ్రామంలో నివసించేవారు కాందిశీకులు;- ఆగ్రామం "రివల్యూషనరీ పోలిటికల్ పార్టీవారి రాజకీయ ప్రాబల్యంలో ఉందట;- భూముల పంపకం, ఆక్రమణ, విషయంలో కొంత కాలం మంది నలుగుతున్న తగాయిదా వివరకు దొమ్మికి దారి తీసింది.

భూమి తగాయిదాలో రాజకీయ కోణలు. అదే రోజున బరాసెలో [అక్కడే చమురు కర్మాగారం ఉంది] 30 మంది బందిపోటుల ముఠా ఒక వ్యాపారస్థుని యింటి మీద దాడి చేసి 10 వేల రూపాయిలు విలువచేసే సామానులూ, నగదూ, దోచుకున్నారు

గడచిన శుక్రవారం బొంబాయిలో శ్రీయుత కృష్ణ దేశాయ్‌గారిని ఎవరో హత్య చేశారు;- ఆయన మహారాష్ట్ర విధాన సభలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు. ఆయన దారుణ హత్య బొంబాయి నగరాన్ని తీవ్రంగా కదిలించింది;- ఆవేశాలు పెరిగాయి;- హంతకులను పట్టుకోవడానికి ఒక డెప్యూటీ కమీషనరు కూడా పోలీసు ఉన్నతాధికారిని మహారాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా నియమించింది

కలకత్తాలో, సిలిగుడి, జల్‌పాయ్‌గురి జిలాలలో హత్యలు, దోపిడీలు, హింస, దౌర్జన్యం, బ్యాంకుల అపహరణలో లూటీ- అనునిత్య సంఘటనలు;- పశ్చిమ బెంగాల్‌లో ఎలాంటి ఘోరకృత్యాలు జరిగినా, అనుస్పందించి, బాధపడే ఓటిక యిచ్చే దేశానికి లేదు;- మానవికంగా అలవడ వచ్చేసింది;. రాష్ట్రపతి పరిపాలన విధించిన తరువాత కూడా ఎన్నదగిన మార్పు రాలేదు;- శాంతి భద్రతల సంరక్షణలో పోలీసులు ఎందుకు విఫలమవుతున్నారో తెలియదు. అంతా అయోమయం;- ప్రజా వాయనులు అంతకన్న నిస్సహాయంగా ఉన్నారు.

బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు కూడా అంటు వ్యాధి ప్రాకింది; హత్యలు దోపిడీలు విరివిగా కొనసాగుతున్నాయి;- పంజాబ్, హర్యానా ప్రాంతాల వరకూ నక్సలైటు ఉద్యమం విస్తరించిందని అక్కడి అధికారులంటున్నారు.

మన రాష్ట్రంలో నక్సలైటుల ఉద్యమం సంవత్సరాల క్రితమే ప్రారంభమయింది;- తమిళనాడులో అంకురించిందని వినికిడి;- కేరళ సంగతి పరేసరి.

అతివ్యల్ప కాలంలో జాతీయ పేరణలు ఇంతగా మారిపోయాయా? 1967 తరవాత హింసా రాధనల సంఖ్య విపరీతంగా పెరిగింది;- గాంధీజీ శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి;- అప్పటినుండి దేశంలో రక్తాయనికమయిన మార్పు వచ్చింది.

"నక్సలైటు" లంటారు ; కార్చిచ్చువలె దేశమంతటా ఎలా విజృంభించగలుగుతున్నారు?- "మార్కిస్టు" లంటారు.- వారికీ, నక్సలైటులకూ తీవ్రమయిన అభిప్రాయ భేదాలున్నాయంటారు;- కేరళలో శ్రీ గోపాలన్ గారినీ, నంబూద్రిపాద్‌గారినీ నక్సలైటులు బెదిరించారంటారు;- హింసా కాండకు మార్క్సిస్టులు వ్యతిరేకులంటారు;- "ఏది సత్యం ఏ దసత్యం? ఓ మహాత్మా?- ఓ మహాత్మా?"

బెంగాల్, అస్సామ్, మణిపూరు, త్రిపురా, నాగా ప్రాంతం— ఈశాన్య భాగమంతటా నక్సలైటులు బలపడుతున్నారనీ,- ఒకవైపు విదేశ సహాయం వారికి విందుగాఉందనీ.- ఆ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న తూర్పుపాకిస్తానులో కూడా నక్సలైటు ఉద్యమం అంకురించిందనీ,- కేంద్ర ప్రభుత్వం వెంటనే మేలుకుని కఠిన చర్యలు తీసుకోవాలనీ, నవ్వుమొన్న శ్రీ మధులిమయేగారు హెచ్చరించారు;- ఇంకా ఉపేక్ష భావాన్ని విడనాడకపోతే,- ఆ ప్రాంతం "ఇండియాలో వియత్నామ్" వలె తయారై, అంతర్యుద్ధాన్ని ప్రారంభించే ప్రమాదం వచ్చి తీరుతుందన్నారు

నేట అయోమయ కేంద్ర పాలక వర్గానికి ముందు రూపు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారి కుమారుడు శ్రీ సంజయ గాంధీ,- మారిషస్ దీవులో భారత-మారిషస్ దేశాల మధ్య మిత్రభావాన్ని పెంపొందించడంలో అప్రయత్నంగా కొంత విజయాన్ని సాధించారని పత్రికల ద్వారా తెలుసుకున్న వారందరూ సంతోషించి తీరాలి:- శ్రీ సంజయ్ తరుణ వయస్కుడు; నెహ్రూ వంశంలోని వారిందరూ యువకులను ఆకర్షించగలరు;- అందచందాలు వారి సొమ్ము;- వాటిని పదిలంగా కాపాడుకోవడం అభిరుచి సంస్కారాలతోనే ఉంది.

శ్రీ సంజయ్ అందునలనవే మారిషస్ దీవులోని తొలి జనీయులను ప్రథమ దీక్షణంలోనే అయస్కాంతం వలె ఆకర్షించారు;- లేత వయస్సు అమ్మాయిలు ఆయన ఎక్కడున్నా వచ్చి గూడా వారట;- ఆయనతో కలిసి ఫోటో తీయించుకోవాలనితహతహలాడారట

-ఇండో-మారిషస్ స్నేహ సంబంధం యిలకి ధాలు ప్రమాదం లేదు;- మనం నిశ్చింతగా ఉండవచ్చును

* * *

శ్రీమతి గాంధీ కూడా తన వయసు కంటే చిన్నగా ఉన్నారని మారిషస్ పాలక మండలి సభ్యుడొకాయన గమనించారంటాడు; ప్రధాని కూడా ప్రశంసను హాయిగా తీసుకున్నారు;- తన వయస్సు చెప్పడానికి నిరాకరించారు;- సాధారణంగా రుషిళలు చెప్పే సమాధానమే అది; ప్రధాని పదవిలో ఉన్నా, మహిళ అనిపించుకున్నారు;. ఇలాంటి చిన్నచిన్న సంఘటనలే చక్కని సంభావనలే, స్వదా అందరిలోనూ ఉంటాయి

* * *

మారిషస్ యువకులు కాలాన్ని అనుసరించి ముందడుగు వేశారు; ఇక్కడి పక్షాతీతులు పేరొక విధంగా భావించవచ్చును;- మన సంప్రదాయాలను అటు వంటి ప్రవర్తన అనుకరణంగా లేదని లోలోన నిరసించవచ్చును;- ఇక్కడ- అంతా స్వేచ్ఛ యింకా రాలేదు;- మద్రాసు, బొంబాయి, ఢిల్లీ వంటి మహానగరాలలో మినహా, తిక్కన చోట సమాజం ఆక్షేపిస్తుంది

"స్వేచ్ఛ పేరు;- విచ్చలవిడి సంచారం పేరు "-అంటారు;- కాదని ప్రపంచంలో ఏ దేశంలోని వారూ అనలేరు;- వికృత వేషాలకూ ఆమ్మ విశ్వాసంలో వ్యక్తిత్వాన్ని పెంచుకునే ప్రయత్నానికీ చాలా తేడా ఉంది

* * *

సాంఘిక నియమాలను పాటించాలి; లేకి పయను వారిని నిక్షేపించడానికి భవితవ్యాన్ని తర్కానికి తిప్పి దిద్దుకోవడానికి, సాంఘిక నియమాలను ఏర్పరిచారు.

చిక్కు ఎక్కడుంటంటే, ఒకానొక నుంచి నియమాన్ని మనిలివింపచేసి, మరొకటుండూ జీవాన్ని ఒకరు నడిపితే, ఆ ధునిక భావాలను, నేటి సాంఘిక జీవనంలోని సౌకర్యాలను, దుర్వినియోగం చేసి, జీవితాన్ని ఇంకొక రుకు చేతులారా గాలాశ వం చేసుకుటారు; మొదటి సారిహా వారిని వెలుగు బాటలోనికి తీసుకురావడం దాదాపు ఎంతో అసంభవమో, రెండవ రకం వారిని కాపాడి రేఖ దాటకుండా జీవించే ఇంగితజ్ఞానాన్ని అలవర్చడం అంతకన్న అసంభవం.

రెండు మూడు తరాల క్రితం,- మన సంఘంలో, అనగా సామాజిక జీవనంలో,- స్త్రీతి నిబంధనలు ఉండేవి కావు;- పడపదాటి బయట ప్రపంచాన్ని చూసే అవకాశం ఆనాటి మహిళలకు లేదు;- అంతవరకూ నిజం;- కాని, కుటుంబ జీవనమే వారికి పాఠశాల; అలనాటి సంఘం స్త్రీకి నిలువలు లేవు; బాధపడలేదు;- "భారతీయ మహిళల భావనిలు" అని పేర్కొన దేశాల వారు ఎంతో విపరీతం చేసేవారు, వారి పరిధిలో స్వతంత్రంగా జీవించే అవకాశమూ, ఇంటి వ్యవహారాలను నడిపించడంలో కొంత అధికారమూ - ఉండేవి ప్రత్యక్షంగా అక్కడా యిక్కడా భానిస జీవనాన్ని గడిపిన వారుండవచ్చును;- అలాంటివారు ప్రపంచంలో ఎక్కడ లేరు?

నిజానికి నేటి స్త్రీహక్కులకు నేటి విద్యావతి ఎక్కువ బానిస;- ఎం ఏ;- చదివినా, వైద్యంలో డిగ్రీతీసుకున్నా- కట్నం గుమ్మరించితేగాని పనిదొరకదు;- ఎంతో యెక్కువ చదివితే కట్నం అంతే అధికం;- ఆ మాత్రానికి చదువు ఖర్చు దేనికి?- పోనీ ఉద్యోగంలో చేరితే పనిలక్ష్య సమస్యలు,- ఆఫీసులో బాధలు;- ఇంకొక విచిత్ర పరిణామం వచ్చిపడింది;- నేటి యువతులకు చదువుకున్న భార్యకావాలి; ఆమె ఉద్యోగం చేయాలి;- ఐతే, సంపాదనను అతడికి యిచ్చి చేయాలి

* * *

పదిహేను సంవత్సరాల క్రితం మద్రాసులో ఒక జ్యూనీ పోయిడుండేవాడు;- మధ్యాలాప సంభాషణలలో భవదీయుడు అనేకాంశాలను అతనితో తర్కించేవాడు; ఒకసారి కాశ్మీరు మహిళల ప్రసంగం వచ్చింది;- అతను ఘులా అన్నాడు "ఇక్కడ సేమ 1964 నుండీ ఉంటున్నాను; పాటిక జీవనంలోని మార్పులను బాగా శ్రద్ధగా గమనిస్తున్నాను;- 1914లో మద్రాసు వీధులలో కాపిక పనిపాళలను మీ హయిచితే తక్కువ ఓటు బాలు గడివారిని ఒక్కరిని కూడా నేను చూడలేదు;- ఇవాళ? ప్రతి కార్యాలయంలోనూ పని చేస్తున్నారు;- గృహిణులు హాయిగా ఇజారు మండి యిటికి వాడలేసిన సామానులు కొని తెచ్చుకుంటున్నారు;- ఇంతకన్న విప్లవం ఏముంటుంది?

* * *

నిజమే;- అంతటి విప్లవం క్రమంగా దాపంతెటదే వచ్చింది;- ఇతిగులు దూసినంతే వికలితంగా మనం చూడకేము

ఐతే, ప్రతి దీ పానికీ క్రీనీడలుంటాయి;- అటు సంప్రదాయాన్నీ ఇటు ఆధునిక జీవన విధానాన్ని ఎలా సమన్వయం చేసుకోవాలో కొన్ని రంగాలలో అయోమయం ఏర్పడింది; కడవ దాటితే ఎన్నో పరుష్యలు;- యువకుల స్వచ్ఛందాలు దుర్భరంగా పరిణమించాయి;- ఆటూయిటూ చవకబారు వ్యామోహాలు పెరిగాయి;- నేటి మాలు. పత్రాలు, పనస్త్రీలంకరణ భ్రాంతిని ఏర్పాటు వారు కుటుంబ నియంత్రణ, ఫలితం-యిబన్నీ, యింకా స్నేహాన్ని అలవ మనుష్యులను పెడదారిన నడిపించి స్వజీవనాన్ని, సాంఘిక జీవనాన్ని, చీకిబాకిరి చేస్తున్నాయి.

* * *

క్రమ పరిణామ పథంలో కాకుండా ఒక్కసారిగా అందరికీ స్వేచ్ఛ లభించింది;- కొంత దుర్వినియోగం అవుతుంది;- మారిషస్ దీవుల మహిళలు పక్షిస్వేచ్ఛ సంపర్కాలను ఆలింగనాలు వారు, నిబ్బరంగా ఉండగలగు;- లభించిన స్వతంత్రాన్ని సద్వినియోగం చేసుకోగలరు;- మన వారు కులకు సాంఘిక సమస్యలను పరిశీలించడానికి తీరిక లేదు;- అడుగులు తడబడిన తరువాతగాని మన సాంఘిక జీవనం కుదుటబడదు

(గోరాశాస్త్రి)

రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం

(ఆంధ్ర ప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్)

రాష్ట్రంలోని కుటుంబ నియంత్రణ కార్యక్రమం అధికారుల తీరుతీయ మహాసభ హైదరాబాదులో ఈ నెల 9, 10 తేదీలలో జరుగుతుంది ఈ సందర్భంలో యీ వ్యాసం ప్రచురిస్తున్నాము - మన రాష్ట్ర అభివృద్ధి చెందుతున్న దేశాల జనభా పెరుగుదల విషయంలో ఐదవ స్థానం ఆక్రమించింది. జనాభా పెరుగుదల జనాభా సమస్యగా భారత దేశం పరిణమించకుండా ఉంటుంది జనాభా విషయంలో భారత దేశం ప్రపంచంలో రెండవ స్థానం ఆక్రమించింది. ఇలా అల్పంలో ప్రపంచంలో ఏడవ స్థానం ఆక్రమించింది అంతే కాకుండా దేశంలో పాలిస్తా ఒకటోకోటి ముప్పై లక్షల జనభా పెరుగుతున్నది. విపరీతంగా జనాభా పెరుగుతూండడంవల్ల ప్రజలజీవనస్థాయి పెంచడ నికి చేసున్న ప్రయత్నం చాలా వరకు విఫల మవుతున్నది ప్రణాళికా బద్ధంగా సాధించిన ప్రగతిని ప్రయోజనం కనిపించకుండా పోతున్నది.

అంగుడి జనభా పెరుగుదలను అరికట్టడానికై, భారతదేశం భారీఎత్తున కుటుంబనియంత్రణ కార్యక్రమం చేపట్టింది జనన మరణాల రేటు పరస్పరాయంపెర్చాలని చేయుడ నేమంగా దేశమైన ఉంది ప్రస్తుతి జనాభాల రేటు ఎడాదికి ప్రతి వెయ్యిమందికి 39 ఉంది ఈ జనాభాల రేటును వచ్చే పది ఏడ్లలో పల 25కు తగ్గించడానికి కృషి చేయబడుతున్నది

తృతీయ పంచవర్ష ప్రణాళికలలో కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యాన్ని గుర్తించి దానికల ప్రత్యేక శ్రద్ధవహించడం జరిగింది. 1961 జనాభా లెక్కలు, దేశంలో విపరీతంగా పెరుగుతున్న జనాభా రేటు సమస్యను స్పష్టంగా తెలియజేశాయి ఈ సమస్యను తగు విధంగా పరిష్కరించడానికి అనేక ముఖ్యమైన తీర్మానాలు తీసుకోబడినవి ఈ కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. మునుపు వైద్య సలహా ప్రకారం కుటుంబ నియంత్రణ విధానాన్ని ప్రజలకు వివరించబడుతూ ఉండేవి వీటే ఇప్పుడు ప్రజలకు జనాభా పెరుగుదల వల్ల కలిగే దుష్పరిణామాలను గురించి వారికి తెలుపవిధంగా వివరించడం జరుగుతున్నది. సాధ్యమైన చోట్ల లో స్వచ్ఛంద సంస్థలు స్థానిక సాయకులు సహాయ సహకారాలతో ప్రజలకు సలహాలివ్వడం వైద్య సేవలు చేయడం జరుగుతున్నది "చిన్న కుటుంబం" యొక్క విశిష్టతను గురించి ప్రజలకు

డా॥ కె. రమేశ్ పాయ్

వివరించేప్పుడే ఈ కార్యక్రమములో ముఖ్యోద్దేశమై ఉంది. ప్రతి వ్యక్తికీ అందుబాటులో కుటుంబ నియంత్రణ సౌకర్యాలు కల్పించబడుతున్నాయి అందుకు అనుగుణంగా కుటుంబ నియంత్రణ, వైద్య సేవలు అన్ని స్థాయిలలో ఏర్పాటు చేయడం జరిగింది

1969-70లో ఆంధ్ర ప్రదేశ్‌లో 2,10,000 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు జరిగాయి 9 625 లూప్‌లు ఉపయోగించబడినవి. 25 లక్షలకు పైగా గర్భ నిరోధక సాధనాలు ప్రజలకు పంచి పెట్టబడినాయి. అవసరమైన సమయంలో రాష్ట్రం ముందంజ వేసున్నది మన రాష్ట్రం ట్యూబెక్టమీ విషయంలో ప్రథమ స్థానం. ముత్తైదువులకు కేపన్ విషయంలో ద్వితీయ స్థానం ఆక్రమించింది

ట్యూబెక్టమీలో ముందంజ

1969 70లో జంటనగరాలలో జరిగిన ట్యూబెక్టమీ కేసులు పాత్రహరంగా ఉంది ముత్తైదు 1900 కేసులు జరిగాయి ప్రకాశం, విశాఖపట్నం జిల్లాలో జరిగిన ప్రతి తూడా ణపియ మెదటి. ఈ రెండుజిలాలు కలిసి, భారత ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలనుఅధిగమించాయి ఈ రెండు జిలాలలో ఒక్కొక్క దానిలో 20,000కు పైగా వేసెక్టమీ కేసులు జరిగాయి కృష్ణా తూర్పు గోదావరి, చిత్తూరు జిలాలు, కుటుంబ నియంత్రణవిషయంలో భారత ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలను సాధించాయి. 19-7 సవత్సరంలో ఎక్కువ ట్యూబెక్టమీ శిబిరం నిర్వహించబడింది. ఈ సమయంలో ఆపరేషన్ చేసుకోగల ప్రయత్నం సాధించబడింది. 1969-70లో మొత్తం 75,000 ట్యూబెక్టమీ ఆపరేషనులు జరిగాయి వీటిలో 40,000 ట్యూబెక్టమీ కేసులు పెద్ద పెద్ద శిబిరాలలో జరిగాయి.

1966-67లోను, 1967-68 లోను 53,000 లూప్‌లను అమర్చి, సంతృప్తి కరమైన ప్రగతి సాధించబడింది. వీటి 1968-69లో యీ సంఖ్య 17,450కి తగ్గిపోయింది 1969-70లో యీ సంఖ్య మరి పడిపోయింది ఈ సంవత్సరంలో కేవలం 6,935 లూప్‌లు మాత్రమే అమర్చడం జరిగింది జనాభాల రేటును 25కు తగ్గించే విషయంలో లూప్‌లు అంతి ప్రాధాన్యం వహించినప్పటికీ ఒక సంతానానికి పరిమిత సంతానానికి మధ్య వ్యత్యాసం ఉండడానికి లూప్‌లు ప్రధాన పాత్రం వహిస్తాయనే విషయం గుర్తుంచుకోవాలి.

లూప్‌ల ధారణను ప్రోత్సహించే దిశతో ప్రతి జిల్లాలోని వైద్యాధికారికి ప్రత్యేక బహుమతిగా ఒక్కటి ఇవ్వడానికి సంకల్పించబడింది. ఇవి పత్రం వెయ్యి లూప్‌లనైనా అమర్చినట్లయితే, యీ బహుమతి ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమాన్ని తగువిధంగా ఆచరణలో పెట్టే పద్ధతులను కనుగొనడానికి రాష్ట్రంలో మహిళా అసిస్టెంట్ సర్జనులతో 5 ప్రాంతీయ సమావేశాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం జరుగుతున్నది

1969-70లో 25 లక్షలకు పైగా గర్భ నిరోధక సాధనాలను పంచి పెట్టి రాష్ట్రం మంచి ప్రగతి సాధించింది 1970-71లో 160 లక్షల గర్భనిరోధక సాధనాలను ప్రజలకు పంచి పెట్టాలని సంకల్పించబడింది ఇప్పుడు నిరోధ సాధనా పరిస్థితి

(మిగతా 3వ పేజీలో)

"రంజని" నూతన కార్యవర్గం

హైదరాబాదు జూన్ 8 (ఎన్ ఎస్ ఐ) ఎకౌంటెంట్ జనరల్ ఆఫీసు తెలుగు సాహితీసమితి (రంజని) సాధారణ సంవత్సరానికి (1970-71) దిగువ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. శ్రీ బి కె ఎల్ ఎన్. ఆచార్య, అధ్యక్షుడు శ్రీ ఐ దక్షిణామూర్తి, ఉపాధ్యక్షుడు శ్రీ సి హెచ్ కరల్ కుమార్ కార్యదర్శి శ్రీ సి. రామచంద్రం సహాయ కార్యదర్శి శ్రీ కె సత్యనారాయణ శ్రీ డి శివరామయ్య, శ్రీ కె రాధాకృష్ణమూర్తి శ్రీ జె ఉమామహేశ్వరరావు శ్రీ పి వెంకటేశ్వరరావు, శ్రీ జి ఎల్ నరసింహారావు, శ్రీ టి జనార్దనరావు కుమారి ఎ శ్రీదేవి యితరులు సభ్యులు

"అణ్వస్త్రనిర్మాణంపై ప్రధాని వైఖరి ప్రజల అభిప్రాయం కాదు"

డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ ప్రకటన

పనాజీ జూన్ 8 (యు. ఎన్ ఐ)

భారతదేశం అణ్వస్త్రాలను తయారు చేయడానికి ప్రధాని ఇందిరాగాంధీ ఇటీవల మారిషస్ ప్యాటనలో వ్యక్తపరచిన అభిప్రాయం భారతప్రజలందరి అభిప్రాయం కాదు భారతప్రజలందరి అభిప్రాయం భారతదేశం అణ్వస్త్రాలను తయారు చేయకూడదని ప్రతిపక్ష నాయకులు వాదిస్తున్నారు డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ నిన్న ఇక్కడ అన్నారు.

రామనాథ్ జిల్లా కాంగ్రెసు కమిటీ సభలో ప్రసంగిస్తూ డాక్టర్ సింగ్ పై విధంగా అన్నారు

మన దేశం అనుసరిస్తున్న బలహీన విదేశాంశాల మన పొరుగు దేశాలైన నేపాలు, భూటాన్ వంటి చిన్న దేశాలకు మన దేశ శక్తి సామర్థ్యాలపై విశ్వాసం సన్నగిలిపడిందని డాక్టర్ రామ్ సుభగ్ సింగ్ అన్నారు.

జపాన్‌లో దౌత్య కార్యాలయం వద్ద పోలీస్ బందోబస్తు

టోకియో, జూన్ 8 (రాయిటర్)

దౌత్యవేత్తలను అపహరించాలనే తీవ్రవాదుల పథకాలను గూర్చిన సమాచారం తెలియగానే విదేశీ దౌత్య కార్యాలయాలవద్ద భద్రతా ఏర్పాటును ఎక్కువ చేసినట్టు పోలీసులు నేడిక్కడ తెలిపారు.

అమెరికా, జపాన్ రక్షణ ఒప్పందాన్ని యీ నెల 23వ తేదీ నుండి తిరిగి పొడిగించడాన్ని వ్యతిరేకించే తీవ్రవాదులు దుర్చర్యలను ప్రతిఘటించడానికి ముందు జాగ్రత్త చర్యగా విదేశీ దౌత్యకార్యాలయాల వద్ద కాపలా ఎక్కువ చేశామని పోలీసులు చెప్పారు

ఎక్కువ మొత్తాలను ఎక్కడికైనా తీసుకువెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండవలసిందిగా 3 కేసులు పైగా జపాన్ పౌరులకు హెచ్చరించారు.

"అణ్వస్త్రనిర్మాణంపై ప్రధాని వైఖరి ప్రజల అభిప్రాయం కాదు"

డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ ప్రకటన

పనాజీ జూన్ 8 (యు. ఎన్ ఐ)

భారతదేశం అణ్వస్త్రాలను తయారు చేయడానికి ప్రధాని ఇందిరాగాంధీ ఇటీవల మారిషస్ ప్యాటనలో వ్యక్తపరచిన అభిప్రాయం భారతప్రజలందరి అభిప్రాయం కాదు భారతప్రజలందరి అభిప్రాయం భారతదేశం అణ్వస్త్రాలను తయారు చేయకూడదని ప్రతిపక్ష నాయకులు వాదిస్తున్నారు డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ నిన్న ఇక్కడ అన్నారు.

రామనాథ్ జిల్లా కాంగ్రెసు కమిటీ సభలో ప్రసంగిస్తూ డాక్టర్ సింగ్ పై విధంగా అన్నారు

మన దేశం అనుసరిస్తున్న బలహీన విదేశాంశాలవల్ల మన పొరుగు దేశాలైన నేపాలు, భూటాన్ వంటి చిన్న దేశాలకు మన దేశ శక్తి సామర్థ్యాలపై విశ్వాసం సన్నగిలిపడిందని డాక్టర్ రామ్ సుభగ్ సింగ్ అన్నారు.

నాఫ్తా తొలగించిన క్రూడాయిల్ దిగుమతి తక్షణం నిలిపివేత

ఎస్సార్ కంపెనీకి ప్రభుత్వ ఆదేశం

న్యూఢిల్లీ జూన్ 8 (యు ఎన్ ఐ)

ప్రస్తుతం బొంబాయి తమురుమ్ కర్మాగారంలో వాడుకున్న క్రూడ్ మిక్స్ దిగుమతిని తక్షణం నిలిపివేయవలసిందిగా ఎస్సార్ సంస్థ విదేశాలలోని తమ ప్రధాన సంస్థకు తెలియచేసినదని కూడా ఆ ప్రతినిధి వెల్లడించారు

ప్రభుత్వపు ఆదేశాలకు బద్ధవర్తనులుగా సహకారాలు పంపాలనుకుని ఎస్సార్ పని చేస్తుందని వారు తెలిపారు

ప్రభుత్వానికి తెలియచేయకుండా యీరోజు కూడ్ మిక్స్ దిగుమతి చేసుకోవడం వల్ల తమ సమయం కంపెనీ ప్రభుత్వాన్ని మోసగిస్తున్నదంటూ అని ప్రశ్నించగా "అలా అని కాదు" అని అధికారి ప్రతినిధి అన్నారు

ఇదంతయునూ తమ ఆదేశాలను ఎస్సార్ కంపెనీ యీ రోజు కూడ్ వే దిగుమతి చేసుకుంటున్నదని అయిన వెల్లడించాయి

హైమ్‌గార్డ్స్ కమాండెంట్ రామచంద్ర మరణం

హైదరాబాదు జూన్ 8 (యు ఎన్ ఐ)

కాశీపతి హోమ్‌గార్డ్స్ కమాండెంట్ శ్రీ ఎన్ రామచంద్ర మరణించారు ఆయన వయస్సు 56 సంవత్సరాలు

అంత్యక్రియలకు ఆయన కుటుంబీకులు ఆయన స్వగ్రామానికి పంపించారు

విధానపరిషత్తుకు శ్రీరాములు పోటీ

హైదరాబాదు జూన్ 8 (యు ఎన్ ఐ)

రాయలసీమ నుండి మన రాష్ట్ర భాగం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానానికి ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.వోల సంఘం అధ్యక్షుడు శ్రీ ఏ శ్రీరాములు తమ నామినేషన్ దాఖలు చేశారు

శ్రీయుతులు ఏ సూర్య ప్రకాశ్‌రెడ్డి సర్వోదయ పార్టీ అయితే చూడటానికి ప్రేక్షకులు ఎంతగా తరలివచ్చారు అయిన కింద పడిపోయారు హుటాహుటిన ఆసుపత్రికి చేరవేశారు. ఆసుపత్రిలో ఆయన మరణించారు

జనవాక్యం

శీగుజ్జాల్ వ్యాఖ్యపట్ల అభ్యంతరం

ఆర్యా,

చిన్న రాష్ట్రాలు పెద్ద పెద్ద పనులు చెయ్యడం అసంభవమని కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ సహాయ మంత్రి శ్రీ ఐ కె గుజ్రాల్ అనడం విడ్డూరమన్పించింది ప్రపంచ దేశాలలో అతి ఉన్నత స్థితిలో ఉండి అభివృద్ధి ప్రధాన పురోగమిస్తున్న అమెరికా దేశానికి [illegible] లు ఉండి రాష్ట్రం గా ప్రస్తుం పోటీ పడుతూ పెద్ద పనులెన్ని చేయలేదని కేంద్ర మంత్రిని ప్రశ్నిస్తున్నాను ఆర్థికాభివృద్ధి పనులు కలిగిన ప్రాంతాన్ని చిన్న రాష్ట్రంగా చేసి దేశానికేమీ నష్టం ఉండదు పైపెచ్చు త్వరితంగా దేశం అభివృద్ధి చెందడానికి ఇవి తోడ్పడతాయని దేశంలోని విజ్ఞులు స్పష్టపరిచారు. ప్రజలలో సమైక్యత చేసిన ప్రధానులు. పరీక్షు పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ తెలంగాణ ప్రజలకు ఎప్పుడంటే అప్పుడు విడిపోవచ్చునని ఇచ్చిన హామీలను ఇందిరాగాంధీ ప్రభుత్వం గౌరవించక పోవడం ఆ ప్రజాస్వామ్యమే కాకుండా ఒక ప్రభుత్వం చేసిన నిర్ణయాలను తదుపరి ప్రభుత్వం అమలు పరచక పోతే ప్రభుత్వాలు ఉండి మాదండగే కాకుండా తమ స్వప్రయోజనాల కోసం ప్రజల కోరికలను మన్నించక పోతే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సోషలిజం పట్టి బూట మేకాకుండా.

గోపాలకృష్ణ యాదవ్

హైదరాబాదు,

* * *

మిర్యాలగూడ సేషన్‌కు బస్సు సౌకర్యం

ఆర్యా,

మెదక్ తాలూకాలోని వారింగ్ గ్రామానికి రెండు మైళ్ళ దూరంలో మిర్యాలగూడ రైల్వే స్టేషన్ కలదు. నేడు దరాబాదు నుండి మనూరు పోయే బస్సులు ఎక్స్ ప్రెస్ రైళ్ళు ఇక్కడ ఆగవు. ప్రతిదినం వారింగ్ ప్రయాణీకులు రెండు మైళ్ళు నడిచి పోవలసివస్తున్నది

ఒక సంవత్సరం క్రిందట "మెదక్ నుండి "నడియారం"వరకు మిర్యాలగూడ స్టేషన్ మీదుగా ఉండాలి మరియు సాయంకాలము నడపడిని ఈ మధ్య మెదక్ నుండికూడబస్సులు రాకపోవడంలేదు

కాబట్టి పూర్వంవలె మెదక్ నుండి నడియారంమీదుగా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ మీదుగా కార్యం ఏర్పరచి వస్తారని ప్రజల ఇబ్బందులను తీర్చగలరని ఆశిస్తూ, టి సి. అధికారులను కోరుతున్నాను.

వారింగ్

బి ఎల్లయ్య

* * *

జాంబాగ్ రోడ్‌లో వన్ వే ట్రాఫిక్

ఆర్యా,

హైదరాబాద్ నగరంలో జాంబాగ్ రోడ్‌లో వాహనాలరాకపోకలు అధికం ఇందులో పండ్ల లారీలను రోడ్డుప్రక్కన నిలబెట్టడంవల్ల ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నది. దీనివల్ల

నామ్ పెన్‌లో విప్లవ సైనికుల కాల్పులు

నామ్ పెన్, జూన్ 7 (ఎ.పి.)

నామ్ పెన్‌లో విప్లవకారులు తమ తుపాకులతో దాడులు రెండుసార్లు కాల్పులు జరిపారు.

ఒకప్పుడు చెకోస్లోవాకియా రాయబార కార్యాలయం ఉండేచోట భవనంపై సైనికులమన్న ఒక గుంపు దాడి చేసింది. మోటారు సైకిళ్లపై వెడుతూ ఒకర్ని మరొకరు కాల్పులు జరిపినట్లు పోలీసు వర్గాలవారు చెప్పారు.

మరో దశాబ్దంలో జీవాణువు ద్వారా వైద్య సదుపాయాలు

కొరానా విజయంపై ఇద్దరు భారత డాక్టర్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 8 (పి.టి.ఐ.)

రసాయన పదార్థాల సమ్మేళనం ద్వారా జీవాణువులను తయారుచేసే విధానాన్ని కనిపెట్టి డాక్టర్ హరగోబింద్ ఖోరానా ప్రపంచశాస్త్రవేత్తలను ఆశ్చర్యానికి లోనుచేశారు. వైజ్ఞానిక, పరిశోధనల పరిశోధనా సంస్థ డైరక్టర్ జనరల్, భారత వైజ్ఞానికశాస్త్ర అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ ఆత్మారామ్ అన్నారు.

మనిషిలో లోపించిన సహజ సిద్ధాలను మెరుగుపరచటానికి జీవాణువులను ఉపయోగపడ వచ్చునని ఆయన అన్నారు.

వంశపారంపర్యంగా వచ్చే డిమ్వార్, మధుమేహవ్యాధులను నివారించటానికి ఈ జీవాణువు ఉపయోగపడవచ్చునని. జీవాణువు సంబంధించిన వైద్యవిధానాలకూడా సాధ్యం కావచ్చునని డాక్టర్ తిల్వార్ ఇటీవలే ప్రకటించారు అన్నారు.

జీవాణువును సృష్టించిన శాస్త్రవేత్త భారతదేశంలో పుట్టిన వాడవటం మన దేశానికి గర్వకారణమని ఆయన అన్నారు.

జీవాణువును తయారుచేయటం మానవ చరిత్రలోనే అపూర్వమైన మట్టుకు ఆయన పేర్కొన్నారు.

అయితే ఒక విషయాన్ని మరీ స్పష్టంగా కనిపెట్టడానికి దాన్ని ఉపయోగించటంలోనికి తీసుకురావటానికి మధ్య చాలా కాలం పట్టడం సహజమనీ, వంశపారంపర్యంగా వచ్చే రోగాల నివారణకు జీవాణువు చికిత్సా విధానం మొదలు కావటానికి మరో పది సంవత్సరాలు పట్టవచ్చునని డాక్టర్ తిల్వార్ అభిప్రాయపడ్డారు.

రసాయన ద్రవ్యాలతో జీవాణువును తయారుచేసినప్పటికీ, పూర్తి జీవకణాన్ని తయారుచేసేందుకు కొనసాగిన ప్రయోగశాలలు లేవని ఆయన తెలిపారు.



బాపట్ల నమీపంలో మహాత్మాజిపురం ఒకటవ కాలనీకి రాష్ట్ర పారిశ్రామిక సహకార శాఖామంత్రి శ్రీ దేవరి పెరుమాళ్ళు ఈ నెల 2వ తేదీనాడు ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం.

దుకాణాల చట్టం అమలుకు కమిటీ ఏర్పాటు సంకల్పం

రాష్ట్ర కార్మిక మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 8

దుకాణాలు వ్యాపార సంస్థలనటం స్వల్పంగా అనుటలు అమ్మేలా చూడటానికి ఒక కమిటీని వేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనున్నదని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ జి. సంజీవ రెడ్డి నేడు తెలిపారు.

దుకాణాల ఉద్యోగుల కొయిములు పత్రం పరస్కారానికి కార్మిక అధికారులకు మెజిస్ట్రేటు అధికారులకు ఇవ్వాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ దుకాణాల ఉద్యోగుల ఫెడరేషన్ ప్రధానులు వాగ్దానం సభలో కార్మిక మంత్రి పేర్కొన్నారు

ఈ సభను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం శ్రమిక వర్గాన్ని బలపరచడానికి కృతనిశ్చయమై ఉన్నదని అన్నారు.

శ్రామిక వర్గాన్ని విభజించే ధోరణులు మన దేశంలో పటిష్టపడ పెరుగుతున్నందుకు ముఖ్యమంత్రి ఆందోళనను వ్యక్తం చేశారు. ఇది ఆర్థికాభివృద్ధికి పరిణామాలు కాదని అయన అన్నారు.

శ్రామిక వర్గాలకు దళిత వర్గాలకు సమాజంలో అన్నమైన స్థానం లభించడం లేదని వీని ఆధారంగా బాగుగా నైనా దేశ ఆర్థికాభివృద్ధిసాధ్యం కాదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మల్వాల సమితి సిబ్బంది సమావేశం

మల్వాల, జూన్ 8

గత బుధవారంనాడు ఏర్పాటు చేసిన పంచాయతీ సమితి సిబ్బంది సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ సి. లక్ష్మణ రావు అధ్యక్షత వహించారు.

సమితి ప్రాంతంలో వ్యవసాయ ప్రదర్శనాక్షేత్రాల ఏర్పాటు గురించి సమావేశంలో చర్చించి, పథకాలను రూపొందించడం తదితర ప్రాంతంలో మూడు ప్రదర్శనాక్షేత్రాలను నెలకొల్పడానికి తీర్మానించారు

అధిక దిగుబడినిచ్చే జయా వరిపంట సాగుకు ఒక క్షేత్రము, వేసాక మూంగ్ పెసర కొక క్షేత్రము, ఫ్రిబ్రిడ్ బాజ్రాకు ఒక క్షేత్రము మొదలైన మూడు క్షేత్రాలు ఏర్పాటు చేయనప్పుడు హరిజన గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధ్యక్షుడు శ్రీ పి. లక్ష్మణ్ రావు తెలియచేశారు.

సమితి పరిధిలోని ఉపకేంద్రాల భవన నిర్మాణానికి సంబంధించిన పథకము తెలియచేస్తూ, ఏ గ్రామములో సేవ అగువందల రూపాయల అద్దెకు భూమి ఉచితంగా లభ్యమైన ఎడల అక్కడ ప్రభుత్వపు ఖర్చుతో ఉపకేంద్ర భవనం నిర్మించితలచినట్లు మల్వాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పి. ఎల్. నర్సింహారావు తెలియచేశారు.

పశు వైద్యశాఖ ఇంజినీర్ల సంఘ వార్షికోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 8

రాష్ట్ర పశువైద్యశాఖ ఇంజినీర్ల సంఘ వార్షికోత్సవం సమావేశానికి ఆహ్వాన, వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఇ. వి. రామిరెడ్డి ముఖ్య ప్రారంభోత్సవం నిర్వహించారు.

ఇబ్బంది లేని విధానంలో ప్రజలలో సంతృప్తి వ్యక్తమవుతున్నదని అయన అన్నారు

సమావేశానికి పశు సంవర్ధకశాఖ డైరక్టరు డాక్టర్ ఏ. సూర్యప్రకాశరావు అధ్యక్షత వహించారు.

సంఘ అధ్యక్షుడు శ్రీ ఎమ్. రామిరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ మహలింగం తదితరులు ప్రసంగించారు.

ఉపాధ్యక్షుడు శ్రీ పి. గోపాలకృష్ణ వందన సమర్పణ చేశారు.

శ్రీగుజాల్ శ్రీసారథీ స్టూడియో సందర్శన

హైదరాబాద్, జూన్ 8

కేంద్ర రేడియో సమాచార శాఖ సహాయ మంత్రి శ్రీ ఇందర్ కుమార్ గుజాల్ ఈ నెల 10వ తేదీనాడు శ్రీ సారథీ స్టూడియోస్‌ను సందర్శించారు.

స్టూడియో మేనేజర్ డైరెక్టర్, సమర్పకుడు ఫిలిమ్స్ అధినేత అయిన శ్రీ కాటాదర్శిని వీరరాఘవ అన్నపూర్ణా పిక్చర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దుక్కిపాటి మధుసూదన రావు, శ్రీ సారథీ స్టూడియో మేనేజర్ శ్రీ దురా ప్రసాదరావు శ్రీ గుజ్రాల్‌కు పోర్టు, రికార్డు రూమ్ మొదలగునవి చూపించారు. రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ వాసుదేవరావు కూడా శ్రీ గుజ్రాల్ వెంట ఉన్నారు

శ్రీ గుజ్రాల్ స్టూడియో అవసరాలను గురించి ప్రత్యేకంగా తెలుగులో అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంలో టెలీటి విందుకూడా జరిగినది. శ్రీ తమ్మారెడ్డి, పుమూరి తదితరులు కూడా వచ్చారు.

అంతకు కితంరోజున ప్రపంచశాంతి మండలి సభ్యులు కూడా శ్రీ సారథీ స్టూడియోస్‌ను సందర్శించి వివిధ విభాగాలను చూచారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమం

(2వ పేజీ తరువాయి)

పంక్తి నిరిగం ఉంది 1 598 పోను ఆంధ్ర లలో డిపోలు పెట్టి నిర్మాణం చేయబడింది. సుమారు 197.71 లో అనుకున్న లక్ష్యాలను సాధించడానికి సిద్ధంగా ఉండేవి

భవన నిర్మాణ కార్యక్రమం

కుటుంబ నియంత్రణ కొరకు 1969-70లో ఉంగోలు వంటి గ్రామీణ ప్రాంతాలలో రెండు ఆపరేషన్ థియేటర్లు నిర్మించబడినాయి వీటి నిర్మాణంకొరకు రూ. 50 10 లు ఇవ్వబడినాయి 26 జిల్లాలలో 464 మంచాల సామర్థ్యంతో సెకండరీ సెంటర్ల నిర్మాణం చేపట్టబడింది వీటికొరకు మొత్తం రూ 34 8 లక్షలు ఖర్చు అవుతాయి అంతేకాకుండా 4 ఆపరేషన్ థియేటర్లు 32 మంచాలతో 3 వార్డుల నిర్మాణం పనికూడా చేపట్టబడింది ఇందుకొరకు రూ 4 లక్షలు ఖర్చు అవుతాయి హైదరాబాదులో ప్రాంతీయ కుటుంబ నియంత్రణ శిక్షణ కేంద్రం కొరకు భవనాలు నిర్మాణం పని పంతొమ్మిదిగా కొనసాగుతున్నది ఇక్కడ హాస్టలు పోర్టులు కూడా ఉంటాయి విశాఖపట్నంలో కూడ ప్రాంతీయ కుటుంబ నియంత్రణ శిక్షణ కేంద్రం భవన నిర్మాణంపని ఆరంభించబడింది. 1969-70లో రూ 18 లక్షల ఖర్చుతో 150 ఉపకేంద్రాల నిర్మాణం పనికూడా చేపట్టబడింది దీనితోడుగా యీ సంవత్సరంలో 57 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పెట్టబడింది ఇవి సహకరించేందుకు జిల్లా పరిషత్తులకు రూ. 27 0 లక్షలు గ్రాంటు కింద కేటాయించబడినాయి ఈ గ్రాంటులు ఇవ్వడమే కాకుండా, కడప జిల్లా జమ్మలమడుగులోని క్యాంప్ కొరకు ప్రత్యేకి రూ. 1 5 లక్షలు కేటాయించడం జరిగింది ఈ డబ్బుతో 20 మంచాలు గల సెకండరీ సెంటర్ వారు నిర్మించబడుతుంది తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలోని లూథరన్ ఆసుపత్రిలో 10 మంచాలు గల సెకండరీ సెంటర్ వారు నిర్మించేందుకు రూ 0 75 లక్షలు కేటాయించబడినాయి

కాలవ ప్రజలకు అంతరాయాలకు పోలీసు జనాభా రేటును పెంచుమంటే కోరినారు 32వ విదేశ ప్రజలకు అంతరాయాలకు పెంచుమంటే కోరినారు, 25కు తగ్గించడమే కుటుంబ నియంత్రణ కార్యక్రమ ముఖ్యోద్దేశమై ఉంది ఈ లక్ష్యాన్ని సాధించాలంటే రాష్ట్ర జనాభాలో 100కు పది వంతులమంది దంపతులు అంటే మొత్తం 4 మిలియన్ దంపతులు ఏదో ఒక కుటుంబనియంత్రణ పద్ధతిని తప్పనిసరిగా అనుసరించవలసి ఉంటుంది ఇంతవరకు 07 మిలియన్ దంపతులు మాత్రమే కుటుంబనియంత్రణ పద్ధతులను పాటిస్తున్నారు. దీన్ని బట్టి పరిశీలించినట్లయితే యీ విషయంలో మనం సాధించవలసినది ఎంతో ఉంది ప్రజలందరూ చిన్న కుటుంబ ప్రమాణాన్ని పాటించినట్లయితే నే అనుకొన్న లక్ష్యాలను సాధించగలము అందుకు ప్రజలకు తగిన బోధన కార్యక్రమాన్ని ప్రభుత్వ ద్వారా ప్రజలు అడుగకపోయినా ఏదో ఒక కుటుంబనియంత్రణ పద్ధతిని అనుసరించేటట్లు కృషి చేయాల్సి ఉంటుంది అన్ని పాయిలలో తగిన కృషి చేసే నేతిప్పు. కేవలం వైద్య పద్ధతులు అల్పంచివంతిమాత్రం పరిపోను. ఈ దృష్టితో నే రాష్ట్ర కుటుంబ నియంత్రణశాఖలో మాస్ ఎడ్యుకేషన్ చేయడమే నిర్ణయించారు ఆ ప్రకారం ఆంధ్ర లలో ప్రచార విద్యాభాగం తెరువబడింది. ఇదే విధంగా ప్రతి జిల్లాలో మాస్ ఎడ్యుకేషన్ ఇన్చార్జ్ మేనేజర్ ఆఫీసరు, జిల్లా ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేటరు (శ్రీ పురుషులు నియమించబడినారు.

బహుళ ప్రచారం

ప్రజాబాహుళ్యంలో కుటుంబనియంత్రణ విషయమై ప్రచారంచేసే ఉద్దేశంతో, 1970 మార్చి అక్షరు రచనాలలో పెద్ద శీర్షికలలో ట్యూబెక్టమీ ఆపరేషన్లు చేయించుకున్న స్త్రీలకు ఎర్రతోరణం డిజైనులు చీరలు పంపిణీ కనీస విషయం ప్రత్యేకంగా పేర్కొనాలి. అంతేకాకుండా పత్రికలు చిన్న పుస్తకాలు, పోస్టర్లు. బస్సు బోర్డులు, ఎక్షిబిషనుల ద్వారాకూడా కుటుంబ నియంత్రణ సందేశంపట్టణప్రాంతాలలో ప్రతి కుటుంబానికి అందిందని ధృడంగా చెప్పవచ్చు గ్రామీణ ప్రాంతాలలో సగానికేపరం కుటుంబాలకు ఇప్పుడు కుటుంబ నియంత్రణ విషయం తెలుసు. కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో ఆల్ ఇండియా రేడియో, రీజినల్ ఫీల్డ పబ్లిసిటీ యూనిట్ సహకరించి పని చేయడం ముదావహమైన విషయం. రీజినల్ ఫీల్డ పబ్లిసిటీ యూనిట్ కర్నూలు, తూర్పుగోదావరి, గుంటూరు జిల్లాలలో, కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని తీవ్రతరంచేసి ట్యూబెక్టమీ శిబిరాలను విజయవంతంగా నిర్వహించడంలో సహాయపడింది.

జనాభా రేటును 25 కు తగించాలంటే, జాతీయ ప్రధానాంశాలను అధికారులు పెట్టాలి. అనిప్రజలకు కుటుంబ నియంత్రణను గురించి బాగా తెలియజేయడం, కుటుంబ నియంత్రణను అంగీకరించేయడం, కుటుంబ నియంత్రణ పాటించేయడం యీ కార్యక్రమము తా అయిన తర్వాత కుటుంబ నియంత్రణ ప్రభావాన్ని సరిగా అంచనా వేయడం యీ కార్యాలు నిర్వహించే ఉద్దేశంతో పట్టణ ప్రాంతాలు పల్లె ప్రాంతాలలో కుటుంబ సంక్షేమ కేంద్రాలు తెరువబడినాయి. గ్రామాలలో నివసిస్తున్న 415 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గాను 411 కేంద్రాలలో గ్రామీణ కుటుంబ సంక్షేమ నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి మంజూరు ఇవ్వబడింది 70 లక్షల జనాభాకు మేనాగున్న పట్టణ ప్రాంతాలలో అన్నింటిలోనూ కుటుంబ సంక్షేమ నియంత్రణ కేంద్రాలు ఇప్పుడు గ్రామములో పనిచేస్తున్నాయి వీటిలో 17ను సహకార సంఘాలు నిర్వహిస్తున్నాయి స్వచ్ఛంద సంస్థలు 14 కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. వీటి నిర్వహణకు పూర్తిగా గ్రాంటు ఇవ్వబడుతున్నాయి జనబాహుళ్యాలలోని స్వచ్ఛంద సంస్థలు, సాంఘిక సమాజాలు యీ విషయంలో చేస్తున్న కృషిని ప్రత్యేకంగా పేర్కొనాలి 411 గ్రామీణ కుటుంబసంక్షేమ నియంత్రణ కేంద్రాలలో 1969.70లో 121 కేంద్రాలు తెరువబడినాయి

నిర్ణయించిన లక్ష్యాన్ని ఎంత వరకు సాధించామో తెలుసుకోవడానికి 1969 70లో రాష్ట్ర స్థాయిలో డెమోగ్రాఫిక్ ఎవాల్యుయేషన్ కార్యక్రమం తెరువబడింది. ఈ కార్యక్రమం ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్ అర్థగణాంకాలలో ఏవి నిర్వహించింది జిల్లా స్థాయిలో సాంకేతికంగా అసిస్టెంటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో సూపర్వైజరు కుటుంబ నియంత్రణ లెక్కల వివరాలు సేకరిస్తారు

ప్రత్యేక పథకాలు

కుటుంబ నియంత్రణ కార్యక్రమములో ప్రయోగాలు ప్రోత్సహించడానికి పథకాలు రూపొందించడానికి ఎన్నో నిబంధనలు రూపొందించబడినాయి శ్రీ కాకినాడ, విశాఖపట్నం కృష్ణా, గుంటూరు మహబూబ్‌నగర్ తూర్పు గోదావరి జిల్లాలలో 114 మంది ప్రయోగ డాక్టరు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలలో పనిచేస్తున్నారు

విశాఖపట్నం ఆంధ్రా బాగ్ జిల్లాలో 1969 నవంబరు 1 నుంచి సహాయకుల పథకం ఒకటి ప్రవేశ పెట్టబడింది. ఈ పథకం కింద కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి తోడ్పడేందుకు ప్రతి బాకులో నలుగురు సహాయకులు నియమించబడినారు ఈ పథకం రుహాబు బు రాష్ట్రానికి కూడా విస్తరించబడింది. ఈ పథకం ప్రయోజనాన్ని పరిశీలించిన తర్వాత దీన్ని మిగతా జిల్లాలకు కూడా విస్తరింపజేసే విషయం పరిశీలించబడుతుంది

కుటుంబ నియంత్రణ కార్యక్రమం 1969.70లో బాగా వ్యాప్తిచెందింది జాతీయ పంచవర్ష ప్రణాళికలో ప్రతి సాధించేందుకు యీ కార్యక్రమానికి పలుసార్లు ఎర్రాలు కేటాయించబడినాయి.

ప్రఖ్యాత ఆంగ్ల నవలా రచయిత ఫాస్టర్ మృతి

లండన్, జూన్ 8 (రాయిటర్)

ప్రఖ్యాత ఆంగ్ల నవలా రచయిత శ్రీ ఇ. ఎమ్. ఫాస్టర్ తమ 91వ ఏట మరణించారు.

శ్రీ ఫాస్టర్ మరణ వార్తను నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఇటీవల గుండెపోటు వచ్చినతర్వాత శ్రీ ఫాస్టర్ తమ మిత్రులతో కాలు గడపడానికి గాను ఇంగ్లాండు మిడిల్సెక్స్‌లోని గ్రామసీమలకు వెళ్ళారు. అయన అక్కడే చివరి శ్వాస వీల్చినట్లు తెలుస్తున్నది.

ఎడ్వర్డ్ మోర్గన్ ఫాస్టర్ గొప్ప మానవతావాది, ఉదారవాది. ప్రపంచంలో అనేక ప్రాంతాల పాఠకులను తమ రచనల ద్వారా ప్రభావితం చేశారు. దేశద్రోహమైన చేష్టలను మిత్రద్రోహం చెయ్యను అని అయనన్నారు "ఎవరికీ టు ఇండియా" అనే అయన నవల భారతదేశంలో విశేషాదరణ పొందింది.

ఇనుగురి గ్రామంలో హరిజన దినోత్సవం

మెదక్, జూన్ 8

దుబ్బాక పంచాయతీ సమితికి చెందిన ఇనుగుర్తి గ్రామములో ఇటీవల హరిజన దినోత్సవం జరిపారు.

గృహపారిశుద్ధ్యం, శిశు ఆరోగ్యం విషయాలలో పోటీలు నిర్వహించి బహుమతులు పంచిపెట్టారు.

సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

అస్పృశ్యతా నివారణకై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ హరిజన బాలురకు విద్య, హాస్టలు వసతులు కల్గించడమేకాక హరిజనులకు బంజరు భూములు కేటాయించారని చెప్పారు.

అస్పృశ్యతనిర్మూలనలో నుంచి చెడ్డలు రిజర్వేషన్ విషయాలపై శ్రీ రామకృష్ణారెడ్డి విద్యా విస్తరణాధికారి శ్రీ ఎస్. పట్టాభిరామయ్య ప్రసంగించారు

శ్రీ ఎస్. పట్టాభిరామయ్య వందన సమర్పణ చేశారు.

లింటాస్-L. 62-80 TL
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

'నాకు రోజూ రాగి మొదటి ఆహారము!'



ఇనుము, క్యాల్షియమ్ మరియు అయోడిన్ తత్వములను కూడా అతను పొందును. విటామిన్లు, అతడుకోరి ముఖ్యమైన ఖనిజములు మరియు !! అత్యావశ్యకమైన విటమిన్లను పొందును. ఇవన్నీ ఒకే ఒక విమ్‌గ్రాన్ టేబెట్‌లో వుంటాయి!

విమ్‌గ్రాన్‌లో మంచి ఆరోగ్యము, శక్తి మరియు ఎక్కువ సహన శక్తికి అత్యావశ్యకమైన అన్ని విటమిన్లు, ఖనిజములు వున్నాయి. ఉదాహరణకు, సరిగా రక్తము ఏర్పడుటకు, సహన శక్తి ఎక్కువగుటకు దానిలో రాగి వుంది. విమ్‌గ్రాన్‌లో ఇతర విటమిన్లు, ఖనిజములు వుండుట వలన, అతనికి చక్కటి చర్మము, నేత్ర దృష్టి, దృఢమైన పళ్ల మరియు ఎముకలు వున్నాయి.

ఇప్పుడు ● గుండ్రని ఆకారపు
ఒకే ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా వుంచును
ఖరీదు 13 పైసలు మాత్రమే
విమ్‌గ్రాన®
వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు
SQUIBB®
SARABHAI CHEMICALS
® స్క్విబ్ & సన్స్ ఇంకార్పొరేటెడ్ వారి ట్రేడ్ మార్కు పేర్లు. దీని బ్రిటిష్ కామన్‌వెల్త్ ప్రదేశాలకు కంపెనీ రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్
Shilpi VIM 11/70 Tel

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా వుండాలంటే మీ జీవితాలే చాలా అనుభవములడా!! మలిక్ ను ఆశ్రయించండి

మలిక్ స్పెషలిస్టు సంప్రతింగండి బలహీనతకు పరాజయ బలహీనతకు, శ్రీ పురుషుల గుప్త రోగాలకు విక్ర చికిత్సచేయబడును. 150 సంవత్సరాలనుంచి వైద్యులు వారి ఇంటి వంశపారంపర్యముగా వచ్చుచున్నదని తెలుపుచున్నారు. అయన మీరు సంప్రతించి తమ జీవితమును, తమ శక్తిని, బలాన్ని పొంది మీ దాంపత్య జీవితాన్ని ఎందుకు మధురమయం చేసుకోకూడదు చికిత్స గోప్యముగా నుంచబడును. నుందులు యాంత్రాలతో చికిత్స చేయబడును. వెంటనే సంప్రదించండి

సంప్రతించు వేళలు. ఉదయం 9.00 నుంచి 1.00 వరకు 5.00నుంచి 8.00 వరకు. ఫోన్ నంబర్ 35401. అదివ రాలుకూడా డిస్పెన్సరీ తెరచి వుంటబడును.

మోడరన్ డిస్పెన్సరీ

పెంట్ చేశటాకీసువద్ద. సుల్తాన్ బజార్, బాగాయణగుడ రోడ్డు, హైదరాబాద్

(B.A.P.)

ఏవిధంగాచూసినా అత్యుత్తమమైన సైకిల్! నార్టన్

ప్రతి విషయం ఎంత అందంగా, దృఢంగా, పటిష్టంగా వుందో చూడండి. దాని వేగాన్ని పరిశీలించారా? ఏ సైకిల్ కూడా దాని వేగంతో రోడ్ మీద వెళ్లలేదు. దాని ఖరీదును కూడా చూడండి; సమయములో ఎక్కడైనా, సైకిళ్లలో అది అత్యధిక విలువ గల సైకిల్!

సైకిళ్లలో ఉత్తమమైనది—ధర ఎంతో సరసమైనది!

హింద్ సైకిల్స్ లిమిటెడ్, 250, వర్లీ, బొంబాయి-25.

(HEMAGYANI-Ad. Tel.)

ప్రధాని పదవీ వ్యామోహం దేశ శ్రేయస్సుకు బంగకరం

ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు సంజీవరెడ్డి విమర్శ

తిరుమలకొండ (తిమిళనాడు) జూన్ 8 (పి. టి. ఐ)

రానున్న జనరల్ ఎన్నికలలో ప్రజల ఉత్సాహాన్ని స్వతంత్ర మార్గంలోకి మళ్ళించేటట్లు పాటుపడవలసిన కర్తవ్యం కాంగ్రెస్ వాదులపై కలదనీ, ఈ పని చేయవలసినది శ్రీ కామరాజ్ వంటి నాయకులు కాదని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ నీలం సంజీవ రెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

దేశ భవిష్యత్తును కాపాడవలసిన బాధ్యతకూడా కాంగ్రెస్ వాదులపై ఉన్నదని ఆయన చెప్పారు.

ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చెందిన రామనాథపురం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యర్యంలో ఏర్పాటైన రాజకీయమహాసభలో శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ, శ్రీమతి ఇందిరాగాంధీ వట వ్యక్తిగతంగా తనకేలాటి వ్యతిరేకత లేదనీ ఆమె ప్రధాన మంత్రి పదవిలో కొనసాగడం పట్ల కూడా తాను వ్యతిరేకించడం లేదనీ, ఐతే ఆమెకు ఉండే అధికార వ్యామోహం మూలాన దేశ ప్రయోజనాలకు భంగకరమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీకి శ్రీ కామరాజ్ వంటి నాయకులకు మధ్య అనేక సమస్యలపై భేదాభిప్రాయాలు వచ్చాయి రూపాయి మారకం విలువను తగ్గించడం ఆ సమస్యలలో ఒకటి. శ్రీ కామరాజ్ సలహాను, సహకారాన్ను ఆమె పెడచెవిన పెట్టి రూపాయి విలువను తగ్గించడానికే అనుమతించారు. అప్పటికి కొంత కాలముందు ఆమె కాపెళ్ళిచబ్బిన ఆనాటి కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం సలహానే ఆమె పాటించారని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

రాష్ట్రపతి ఎన్నికలో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన తీరు మరొక ఉదాహరణమని చెబుతూ, రాష్ట్రపతి పదవికి తన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించి, ఆ తర్వాత తనకు వ్యతిరేకంగా ఆమె పని చేసారని ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం పటిష్టవంతమైనది కానందువల్లనే దేశంలో వక్రలెట్లు విజృంభించాయనీ, ప్రభుత్వ చర్యలూ కాపాలు అంటే గౌరవం బొత్తిగా లేదనీ, దేశంలో ఎక్కడ చూసినా హింసా దోరణి పెచ్చుపెరుగుతున్నదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు

కాకినాడరోటరీక్లబ్‌లో కృష్ణమీనన్ ప్రసంగం

(ఆంధ్రభూమి విలేకరి)

కాకినాడ జూన్ 8

మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఇక్కడ రోటరీక్లబ్‌లో ప్రసంగించారు.

1967 సాధారణ ఎన్నికల అనంతరం దేశంలో కాంగ్రెసేతర పోట్లు బాగా పెరిగిపోతున్నాయని, ప్రజాస్వామ్యం ఒక్కవ్యక్తి నియంతృత్వ ధోరణులను చాలా కాలందాకా సహించదని శ్రీ మీనన్ తమ ప్రసంగంలో అన్నారు. దేశపరిపాలనలో రెండు శత్రుదేశాలు పొంచిపుండి యుద్ధసన్నాహాలకు తలపడుతుండగా, దేశంలోని రాజకీయశక్తులన్నీ తమ తమ వ్యక్తిగత భేదాలను విస్మరించి దేశప్రయోజనాలకోసం ప్రగతికోసం కృషిసలుపవలసి ఉన్నదని అన్నారు.

కార్మికోద్యమాలలో కార్మికులు కేవలం ఆర్థిక ప్రయోజనాలకోసమే పోరాటాలు సలుపడాన్ని శ్రీ కృష్ణమీనన్ నిరసించారు. విశాల దృక్పథాన్ని అలవరచుకొని కార్మికులు మొత్తం దేశానికి సంబంధించిన సమస్యలపై పోరాటాలు సలుపాలని ఆయన సూచించారు.

సమావేశానికి రొటేరియన్ పి హెచ్. ఎస్. బి. శర్మ అధ్యక్షత వహించారు రొటేరియన్ డాక్టర్ పి. ఎస్. మూర్తి సమావేశానంతరం కృతజ్ఞతలు చెప్పారు.

పూనాలో శివసేన ప్రదర్శనలు

పూనా, జూన్ 8 (యుఎన్.ఐ)

ఇటీవల ఇక్కడ జరిగిన బృహదహనాల సంఘటనలను పురస్కరించుకొని శివసేన పలు చోట్లను విచక్షణారహితంగా అరెస్టు చేస్తున్నందుకు నిరసనగా శివసేన నగరశాఖ ఆధ్వర్యంలో పోలీసు కమిషనర్ కార్యాలయం వద్దకు నిన్న ఊరేగింపు జరిపారు.

విగ్రహాందల ముందు ప్రదర్శకులను మార్గమధ్యంలో పోలీసులు అడ్డగించారు. అయితే శివసేన ప్రతినిధివర్గం పోలీసు డిప్యూటి కమిషనర్‌ను కలుసుకొని మెమొరాండం సమర్పించారు.

అరెస్టుచేసిన శివసేన కార్యకర్తలను రాజకీయ ఖైదీలవలె పరిగణించాలని ఆ మెమొరాండంలో కోరారు.

పార్లమెంటు సభ్యుల బృందం తూర్పు బెర్లిన్ పయనం

న్యూఢిల్లీ, జూన్ 8 (పి.టి.ఐ)

తూర్పు జర్మనీ అంతర్ పార్లమెంటరీ యూనియన్ ఆహ్వానంపై తూర్పు జర్మనీలో పర్యటించడానికి ఐదుగురు పార్లమెంటు సభ్యుల బృందం నిన్న విమానంలో తూర్పు బెర్లిన్‌కు బయలుదేరింది.

నెహ్రూకు బాలభవన్ సభ్యుల శ్రద్ధాంజలి

హైదరాబాదు జూన్ 8

చాచా నెహ్రూపట్ల గల సందర్భంగా జవాహర్ బాలభవన్ సభ్యులు పబ్లిక్ పరీక్షలకు సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. సింహాజయరావు అధ్యక్షతన సమావేశమై నెహ్రూకు శ్రద్ధాంజలి ఘటించారు.

బాలభవన్ డైరెక్టర్ శ్రీ మతి కె. శారదాదేవి పిల్లలనుగూర్చి నెహ్రూకు ఎటి అభిప్రాయాలు దేవో వివరించారు చాలామంది బాలభవన్ సభ్యులు ఇంగ్లీషు, హిందీ, తెలుగు ఉర్దూలలో నెహ్రూనుగురించి మాటాడారు.

ఇండో సోవియట్ సాంస్కృతిక వినిమయ కార్యక్రమం పెచర్చలు

న్యూఢిల్లీ జూన్ 8 (యు.ఎన్.ఐ)

1970 71 సంవత్సరానికిగాను భారత సోవియట్ దేశాల మధ్య సాంస్కృతిక వినిమయ కార్యక్రమాన్ని నిరర్థకం చేయడానికిగాను ఉభయ దేశాల సాంస్కృతిక వినిమయ సంయుక్త సంఘం సమావేశం నేడు ప్రారంభమైంది.

ఇండియా - సోవియట్ సాంస్కృతిక ఒప్పందం అమలులోకి వచ్చిన తర్వాత ఇది పదవ సమావేశం.

గత పది సంవత్సరాలలో సాంస్కృతిక వినిమయ కార్యక్రమాల ద్వారా ఉభయ దేశాల శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు విద్యావేత్తలు, కళాకారులు, క్రీడాకారులు, డాక్టర్లు మధ్య స్నేహపూర్వకమూ, నిర్మాణాత్మకమూ ఐన చర్చలు జరుగుతున్నట్టు సమావేశాన్ని ప్రారంభిస్తూ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్ చక్రవర్తి చెప్పారు.

వినిమయ కార్యక్రమాన్ని ఇతర అన్ని రంగాలకు కూడా వ్యాపింపజేయడానికి అవకాశం ఉన్నదని ఆయన అన్నారు

గతంలో జరిగిన వినిమయ కార్యక్రమం సముద్రశాస్త్రం, సెమికండక్టర్స్, పృథ్వీశాస్త్రం, పెట్రోలియం టెక్నాలజీ మొదలైన విజ్ఞానశాస్త్రాల నిపుణులు పరస్పర అభిప్రాయాలను మరొకరికి తెలియజేసుకోవడానికి దోహదం కలిగించిందని శ్రీ చక్రవర్తి అన్నారు

సోవియట్ అధికారుల బృందానికి నాయకత్వం వహించిన రాయబారి ఎన్. పెగోవ్ శ్రీ చక్రవర్తి ప్రసంగానికి సమాధానమిస్తూ ఉభయ దేశాలమధ్య రాజకీయ, ఆర్థిక, వాణిజ్య సంబంధాలు త్వరితగతిని అభివృద్ధి చెందుతున్నాయన్నారు.

గతంలో జరిగిన వినిమయ కార్యక్రమం విజయవంతమై ఉభయ దేశాల ప్రజల మధ్య ఆధ్యాత్మిక బాంధవ్యాన్ని సుపుష్టం చేసిందన్నారు.

విధానాల నిర్ణయంలో యువకుల సహచనలకు ప్రాధాన్యం: నిక్సన్ హామీ

మసాచుసెట్స్ జూన్ 8 (ఎ పి)

విధానాల నిర్ణయంలో యువజనుల అభిప్రాయాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వవలసి ప్రతిపాదనకు ప్రెసిడెంట్ నిక్సన్ అంగీకరించారు. రిపబ్లిక్ సోషలిస్టీకి లేఖ వ్రాస్తూ యువజన బృందాలతో తమ విధానాలు ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి వారితో సహకరించగలదని ఆయన అన్నారు.

బోయిన్‌పల్లివద్ద శిశుసంక్షేమ భవనం శంకుస్థాపన

హైదరాబాద్, జూన్ 8 (పిటిఐ)

బోలారం సర్కిల్ స్కూలు ప్రాంగణంలో బోయిన్ పల్లివద్ద శిశు సంక్షేమ పరామర్శ కేంద్రం భవనానికి గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ నిన్న శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అధ్యక్షత వహించారు. సానికి ఈ భవన నిర్మాణానికి సానికి వ్యాపారి శ్రీ మంగిలాల్ 25 వేలు విరాళం ఇచ్చారు.

గాయత్రి శిశు సంక్షేమ మండలి 50 వేలు విరాళం ఇచ్చింది.

జల్పాయిగురి సమీప గ్రామంపై నాయుధ మార్క్సిస్టుల దాడి

జల్పాయిగురి జూన్ 8 (యు.ఎన్.ఐ)

మార్క్సిస్టు అనుయాయుల నాయకత్వంలో దాదాపు 15 వందల మంది, మూక ఉమ్మడిగా ఇక్కడికి 25 కిలోమీటర్ దూరంలోవున్న ఝుమ్మపుగ్రామాన్ని ఆదే గ్రామంమీద దాడిచేసి ఏడుగురుని హత్యచేశారని మరో 40మందిని గాయపరిచారని ఇక్కడికి అధికారికంగా సమాచారం అందింది

ఈ సంఘటన జూన్ 6వ జరిగింది.

దాడి జరిగిన గ్రామం రెవల్యూషనరీ సోషలిస్టుపార్టీకి బలమైన కేంద్రం అని భావిస్తున్నారు

గాయపడినవారిని వంగరినీ అసుపత్రిలో చేర్చారు. వారిలో కొందరు పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదని చెప్తున్నారు

పిల్లమ్ములు, గొడ్డలు, తుపాకులు ధరించివచ్చిన ఈమూక 44 పూరిపాకలకు నిప్పుపెట్టారు ఈ పూరిపాకలన్నీ ఇటీవల వరదబాధితులకోసం ఇళ్ళుపోగొట్టుకున్న కొన్ని కుటుంబాలవి

జాతీయంచేసిన బ్యాంకులకు నిర్వహణ బోర్డులు

ఒకటి రెండు వారాలలో ప్రకటించనున్నట్టు కేంద్రమంత్రి పి. సి. సేఠీ ప్రకటన

ఇండోర్ జూన్ 8 (పి టి ఐ)

జాతీయంచేసిన పద్నాలుగు బ్యాంకులకు ప్రస్తుతంవున్న కస్టోడియన్లనే పర్యవేక్షణ బోర్డులను నియమిస్తూ ఆర్డినెన్సు ఒకటి రెండు వారాలలో ప్రకటన జారీచేస్తామన్నారని కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ పి. సి. సేఠీ నిన్న ఇక్కడ ప్రకటించారు.

బోర్డులలో ఆరుగురు లేదా ఏడుగురు సభ్యులుంటారని రిజర్వు బ్యాంకు కేంద్ర ఆర్థికశాఖ బ్యాంకు మేనేజ్‌మెంటు ప్రతినిధులతో బాటు ఒకరిద్దరు అధికార సభ్యులుకూడా ఉంటారని శ్రీ సేఠీ అన్నారు

ప్రతి బ్యాంకూ వేర్వేరుగా ఏర్పాటయ్యే ఈ తాత్కాలిక బోర్డులు ఏర్పడ్డంతనే ప్రస్తుతం ఉన్న కస్టోడియన్లు బోర్డులకు అధ్యక్షులు అవుతారు

ప్రస్తుతం కస్టోడియన్లకు ఉన్నఅధికారాలన్నీ ఈ బోర్డులకు ఉంటాయి ఆ అధికారాలను తమ తమ నిర్వాహకాధికారులకు దత్తం చేసే అధికారం కూడా బోర్డులకు ఉంటుంది

ఈ బోర్డులలో పార్లమెంటు సభ్యులను గాని రాజకీయ వాదులను గాని నియమించాలని ప్రభుత్వం సంకల్పించడం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ సేఠీ అన్నారు.

ప్రస్తుతం నియమించే బోర్డులు తాత్కాలికం బోయేలేవి. ప్రస్తుతం బ్యాంకింగు శాఖవారు రూపొందించిన పథకాన్ని పార్లమెంటు ఆమోదించిన తర్వాతే శాశ్వతమైన బోర్డులను నియమిస్తారని, వాటిలో ఒక్కొక్కదానిలో పన్నెండుమంది సభ్యులు ఉండగలరని శ్రీ సేఠీ అన్నారు.

సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంటు

పదిమంది గ్రేడు I కరెస్పాండెంట్ కాకలేను ఒక ఉద్యోగం షెడ్యూల్డ్ కాస్ట్స్ బ్యాక్ రెండు ఉద్యోగాలు షెడ్యూల్డు కాస్టులకు రిజర్వుచేయబడినవి.

జీతం: రు. 130 5-160-8-200-ఇబి-8-256 ఇబి-8-280-10-300 ఇవ్వబడుతాయి మామూలుగా యిచ్చు భత్యములు ఇచ్చబడును

అర్హతలు: మెట్రిక్యులేషన్ కాని, తత్సమానమైన పరీక్ష కాని, II సంవత్సరం పాసయిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సు లేదా కాలేజీలో కాని పాసయి ఉండాలి

అభ్యర్థులు తమకు సమీపంలోవున్న ఏ ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజీలోనైనా తమ పేరు రిజిస్టర్ చేయించుకుని ఆ ఎక్స్‌ఛేంజీ దృష్టికి ఈ ప్రకటనను తెచ్చి 19-6-70వ తేదీలోపలికి తమ దరఖాస్తులను సమర్పించవలెను.

ఈ కింది వివరాలు దరఖాస్తులను కంట్రోలర్ ఆఫ్ ఎయిర్ క్రాఫ్ట్ సివిల్ ఏవియేషన్ బొంబాయి ప్రాంతమైతే బొంబాయి-29కు, కలకత్తా రీజియన్ అయితే కలకత్తా-52కు, ఢిల్లీ రీజియన్ అయితే న్యూఢిల్లీ-3కు, మద్రాసు రీజియన్ అయితే మద్రాసు ఎయిర్ పోర్టు, మద్రాసుకు పంపించవలెను.

షెడ్యూల్డు కాస్టు లేదా షెడ్యూల్డు ట్రైబ్‌కు చెందిన అభ్యర్థులమని చెప్పుకొనే వారు అందుకు ఋజువుగా డిసెంట్ మేజిస్ట్రేట్ నుంచి తీసుకున్న సర్టిఫికేటును జతపరచవలెను.

I పేరు II తండ్రిపేరు III కులము IV జన్మ తేది V రాష్ట్రంలో పనిచేసే హోమ్ టౌన్ VI విద్యా సాంకేతిక తదితర అర్హతలు VII అనుభవము జన్మ తేది సర్టిఫికేట్, కాస్టు సర్టిఫికేట్‌లతో పాటు విద్యార్హత సర్టిఫికేట్‌ల అటెస్టెడ్ కాపీలను దరఖాస్తులతో బాటు జతపరచి పంపించవలెను

బాంబే రీజియన్‌కు బొంబాయిలోను కలకత్తా ప్రాంతానికి కలకత్తాలోను, ఢిల్లీ ప్రాంతానికి ఢిల్లీలోను మద్రాసు ప్రాంతానికి మద్రాసులోను ఇంటరువ్యూలు, టెస్టులు వగైరా నిర్వహించబడును.

షెడ్యూలు కాస్టు/షెడ్యూలు ట్రైబ్‌ల అభ్యర్థులకు ఈ కింది టూవీలింగ్ అలవెన్సు అనుమతించబడును.

అభ్యర్థుల నివాస ప్రాంతానికి మీ ఎంలోవున్న రైల్వే స్టేషన్ నుంచి (వీలైనంత తక్కువ రూటు కావలెను) లేదా ఏ స్టేషన్ నుంచైతే వారు ఇంటర్వ్యూను ప్రారంభిస్తారో ఆ స్టేషన్ నుంచి ఈ రెండింటిలో ఏది తక్కువ దూరమైతే దాని నుంచి ఇంటర్వ్యూ జరుపు ప్రదేశమువరకు రానూ పోను (ప్రతి వైపు ప్రయాణము చేసే దూరము 80 కిలోమీటర్లకు మించి వుండరాదు)

వ్యాకెంజ్ కియన్ సి గిల్ దరఖాస్తులు చేసే అభ్యర్థులు తమ దరఖాస్తులతో లభ్యపర్చుకోవలసిన సర్టిఫికేట్ - పబ్లిక్ మెంటరీ రూల్స్ కింద ఇవ్వబడిన ఫారాలు కేవలం ఆఫీసు రికార్డు బస్సువారు లు, కోర్టు మెజిస్ట్రేట్ ప్రకారం (ప్రతి వైపున కోర్టు మీద ప్రయాణం చేసే దూరం 32 కిలోమీటర్లకు మించి వుండరాదు) ఇవ్వబడును.

ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్‌ద్వారా సమర్పించిన దరఖాస్తులు మాత్రమే పరిశీలించబడును. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ లేదా కంట్రోలర్ ఆఫ్ ఎయిర్ క్రాఫ్ట్స్‌కు నేరుగా సమర్పించబడిన దరఖాస్తులు పరిశీలించబడవు.

davp 621(23)/70

దక్షిణ మధ్య రైల్వే

సమ్మర్ ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి 15-4-70 నుంచి కాజీపేట చేంజ్ ఓవర్ గా హైదరాబాదు-మద్రాసు మధ్య నంబర్స్ 21 52, 51/22 ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్ లలోని అదనపు బోగీలు అవగా ఒక పసుకాను, ఒక థర్డుకాను పాక్షిక సీటర్ మరియు ఒక థర్డుకాను బోగీలు హైదరాబాదు వైపు నుంచి 9-6-70వ తేదీనుంచి, మద్రాసు వైపు 11-6-1970 నుంచి డిస్కంటిన్యు చేయబడును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్

సికింద్రాబాదు.

PUB 97/70/71

కేరళ ఉపాధ్యాయుల సమ్మెకు మార్క్సిస్టుల మద్దతు

త్రివేండ్రం, జూన్ 8 (యు.ఎన్.ఐ)

రాష్ట్రంలోని ప్రజాస్వామిక పార్టీలు పంపులు అన్ని కలిసి ఉపాధ్యాయుల సమ్మెను సమర్థిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన జరపాలని కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ కేరళ రాష్ట్రశాఖ కార్యవర్గం నిన్న తీర్మానించింది.

తమ విశేషాలను తొలగించుకొని ఉపాధ్యాయులు సమ్మె కొనసాగింపునకు నిర్ణయించినందుకు కమిటీ హర్షం ప్రకటించింది

ఉపాధ్యాయుల సమస్యలను ప్రత్యేక కమిటీకి నివేదించాలని ప్రజాస్వామ్య పక్షాలు, పత్రికలు చేసిన సూచనను ముస్లిం లీగ్ వ్యతిరేకించింది.

ఉపాధ్యాయుల సమస్యల గురించి వారి ప్రతినిధులతోను, విద్యార్థుల తల్లిదండ్రులతోను, రాజకీయ వాయకులతోను తమ తరఫున చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని కేరళ విద్యామంత్రి శ్రీ మహమ్మద్ కోయా నిన్న ప్రకటించారు

ఉపాధ్యాయులు సమ్మె విరమించాలని తాను కోరినప్పటికీ సమ్మె విరమించే సంప్రతింపులు సాధ్యమని తాను వరుసపెట్టినట్టు వెలువడిన వార్తలను ఆయన ఖండించారు

ఆందోళన కార్యక్రమాలకు పాల్పడిన ఉపాధ్యాయులపై చర్య తీసుకోవలసిన మంత్రి హెచ్చరించారు.

సమ్మెను ఇంకా తీవ్రం చేయాలని ఉపాధ్యాయుల సంయుక్త కార్యాచరణ సమితి నిశ్చయించింది.

సామూహిక సెలవులు 27 జిల్లా విద్యాశాఖ కార్యాలయాల ముందు పికెటింగు జరుపనున్నట్టు కార్యాచరణ సమితి పత్రికా కార్యదర్శి శ్రీ గోపాల కురుప్ తెలిపారు.

అగస్త్యేశ్వర ఆలయ నిధుల దుర్వినియోగం

(ఆంధ్రభూమి విలేకరి)

కడప, జూన్ 8

పొద్దటూరులోని అగస్త్యేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన 47 కేసు హామీలు నిధులు దుర్వినియోగమైనట్టు దేవాదాయశాఖ అధికారులు కనుగొన్నారు. ఈ నిధులు ప్రభుత్వానికి చెల్లించవలసి వుండగా దుర్వినియోగమైనట్టు తేలింది.

ఆకాశవాణి

బుధవారం

10-6-1970

హైదరాబాద్-ఎ

405.4 మీ 740 కిలోహెర్జ్
62.50 మీ 4800 కిలోహెర్జ్
ఉ॥ 6-25 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలోహెర్జ్)
ఉ॥ 8-00 నుండి 9-30 వరకు
ఉ॥ 9.45 నుండి 5.15 వరకు
42.02 మీ (7140 కిలోహెర్జ్)
62.50 మీ (4800 కిలోహెర్జ్)
సా॥ 5.55 నుండి 10.35 వరకు

ఉ॥ 6-25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.00 తెలుగులో వార్తలు 7.15 బాలల సావిత్రిదేవి 7-45 సంకీర్తనం 8.00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 ఎస్. మీనాక్షి: పయొలిన్ 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-20 హిందీ పాఠము 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1.50 తెలుగులో వార్తలు 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-55 ప్రసార విశేషాలు 6.00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6.15 ఉర్దూలో వార్తలు 6-25 వ్యవసాయదారులకు 6-30 గ్రామసీమలు 7.00 తెలుగులో వార్తలు 7.10 తెలుగుపాట 7.30 చిత్రసీమ 7-45 కుదిరిన సంబంధం నాటిక 8-15 ఎస్. మీనాక్షి: పయొలిన్ 8-45 పుస్తక పరిచయం 8 45 హిందీలో వార్తలు కడప శ్రీశైలపట్టణాలు మాత్రము 9.00 ఆంగ్లములో వార్తలు 9.15 సడుస్తున్న చరిత్ర 9.45 లలిత సంగీతం; 10.00 విజయవాడ వరకు 10.30 ఆంగ్లములో వార్తలు 10.35 వాతావరణ సూచన, జనరంజని ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ 900 కిలోహెర్జ్
సా॥ 5.55 నుండి రా॥ 10-35 వరకు

విశాఖపట్నం

322.0 మీ (931 కిలోహెర్జ్)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు

హైదరాబాద్-బి

217.4 మీ 1380 కిలోహెర్జ్
ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సుగమ సంగీత్ ఉషా బిందు 7.00 రంజాన్ ఖాన్: హాంగ్రిపై రాగ్ లలిత్, పీలూ 7-30 ప్రసార సమాప్తి.

మ॥ 2-00 చిత్రపటే పే 2-10 ఉర్దూలో వార్తలు 2 20 నిలయ విద్వాంసుడు 2-30 శాస్త్రీయ సంగీత్ 2-50 నిలయవిద్వాంసుడు 3 00 ప్రసార సమాప్తి.

రా॥ 8-00 కన్నడములో కార్యక్రమము 8-30 సుగమ సంగీత్ 8-45 హిందీలో వార్తలు 9.00 చిత్రపటే పే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 ప్రభాతే: గ్రామ్ 10 30 జనరంజని, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)
ఉ॥ 6.00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు 6.10 భక్తి రంజని, 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూర్యకాంతి 6-50 పాలు పనులు 7.00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వరకే 7-45 హిందీ పాఠం 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 హైదరాబాద్ వరకే 9-00 ప్రసార సమాప్తి

మ॥ 11-45 చిత్రతరంగిణి 12-00 శృంగారం శేషాచార్యులు: వీణ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 పనిడిపంపులు 1-50 తెలుగులో వార్తలు 2.00 వాతావరణ సూచన 2 01 పి రమణభాస్కర్: గ్రామ్ 2-30 ప్రసార సమాప్తి

సా॥ 5.30 శృంగారం శేషాచార్యులు: వీణ 5-55 సానికి ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్య బృందం 6 - 25 వ్యవసాయదారులకు వారా ప్రసారం 6 - 30 జానపద గేయాలు 6 45 తెలుగు బాణీ 7-00 తెలుగులో వార్తలు 7 15 ఆంగ్లసీతులు 7 45 కుదిరిన సంబంధం నాటిక 8-00 చిత్రతరంగిణి హిందీలో వార్తలు 8-10 ఆంగ్లములో వార్తలు 8.15 రాగ ప్రసారం 9-45 లలిత సంగీతం 10 00 రమణ భాస్కర్ 10 30 ఆంగ్లములో వార్తలు 10-35 జనరంజని, ప్రసార సమాప్తి.

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ దరలు

మెసర్స్ కె జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

తేది 8-6 1970

తెల్ల కొన్నలు	75.00	55.00
తపి	56.00	55.00
పచ్చ	63.00	65.00
పసుపు	36 .00	370 00
కందులు	122.00	125.00
ఎర్ర పప్పులు చిన్నవి	110.00	115.00
పెసలు	115.00	120.00
మినుములు	116.00	120 00
శనగలు	114.00	115.00
ఉలవలు	45.00	46.00
బెలము	35.00	53.00
వడ్లు	58.00	60.00
తౌదలు	48.00	50.00
మక్క కొన్నలు	66.00	68.00
మిరప	500.00	550 00
చింతపండు	150.00	250.00
ఎల్లిపాయ	160.00	190.00
ఉల్లిపాయ	40.00	42 00
గోధుమలు	110.00	115.00
ఎర్ర గోధుమలు	—	
కుసుమలు	146 00	154.00
జీలకర్ర	260.00	300.00
ఇలాచీ పలుకులు చిన్నవి	—	—
ఇలాచీ పలుకులు పెద్దవి	250.00	260.00
ఆముదాలు	140.00	144 00
పెద్ద కందిపప్పు	166.00	170.00
చిన్న కందిపప్పు	145.00	150.00
మినపపప్పు	154.00	156 00
పెసరపప్పు	160.00	162 00
శనగపప్పు	120.00	125.00
సరిశనగపప్పు	128.00	130.00
నువ్వులు	165.00	225.00
ఇలాచీకాయ	135.00	150.00

వాయు దాలగుడ్డాన్నిస్తే
STANDARD-70
PRICE 165/-
GUARANTEED
వాయుదాలగుడ్డాన్నిస్తే 3 బాండ్ ఆకర్షణ
పొట్టి బువర్తాన్నిస్తే రిరిగుట 3 లపతరు 5/- బాటు
వాయుదాలగుడ్డాన్నిస్తే భారతులకు పంపగలము
AMBA AGENCIES (103) MODEL TOWN, DELHI-9

కీ॥శే॥ నవాబ్ సాలార్ జంగ్
ఎస్టేట్ విభజించిన ఆస్తి
హైదరాబాద్ చౌతా బజార్ లో ప్రముఖ వాణిజ్య కేంద్రంలో వున్న షాలు పక్కా రెండంతస్తుల మహలు సెం 22-8-85, 86, 87, 99 ల 15 6.1970 తేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు బోనపెడి కేలంలో అమ్మబడును.
వివరాలకు సంప్రదించండి:
జె. మూసా అండ్ సన్స్,
ఆక్షనీర్స్
ఫోన్: 44111

పెండ్లికన్నముందు
పెండ్లి తరువాతినైనా మీకెట్టి కారణమువల్ల నైనా స్త్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చిన యెడల 45 సంవత్సరముల అనుభవమును, పరిశోధనమును పొందిన డాక్టర్ చౌహాన్
GOVT. REGD. గారిని సంప్రదించిన కొతియాపనమును పుష్కలమైన పొందగలరు. మీకెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో కూడా చికిత్స జరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు ఉదయం 9 నుండి రాత్రి 9.
కులీప్ మెడికల్ హాల్
మొకర్రం జాహీ మార్కెట్ వద్ద
హైదరాబాద్. ఫోన్: 52237
(Khan & Sons)

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీసు
10 2.2, ఎ. సి. గార్డ్సు, హైదరాబాదు-4
టెండరు నోటీసు
నం. ఎ25 (23 /7) సి డి ఎన్ ఎక్స్ టి ఆర్
నం ఎ25 (23 / 70 సి ఒ ఎన్ ఎక్స్ టి ఆర్
ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెంది దీనపరాంలోనూ గుట్టుపక్కల వున్న సోరేజి గోదాముల వద్ద ఆహారధాన్యాల యొక్క లోడింగ్ అన్‌లోడింగ్ రవాణా సేయుటకు కంట్రాక్టర్లను నియమించే నిమిత్తం సీలుచేయబడిన టెండర్లను ది రీజినల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాదు వారు కోరుచున్నారు.
రు. 15/- రూపాయలు పదిహేను రూపాయలే చెలించి) ఈ మొత్తము వాపస్ చేయబడదు టెండరులను పొంద గలరు. నిర్దేశిత పత్రాలలోవున్న ఈ టెండరులను రీజినల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాదు వారికి 24 6.70 వ తేదీ సాయంత్రము 5 గంటలకు ముందుగా అందేట్లు పంపించవలెను. టెండరులతో బాటు ఎర్నెస్టు మనీగా రు 1 000 చెల్లించి పుచ్చుకున్న రసీదును జతపర్చి పంపించవలెను రీజినల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాదు, వారి పేర షెడ్యూల్డు బ్యాంకులలో దేనిలో నైనా చెల్లించి డిమాండు డ్రాఫ్టును పుచ్చుకోవలెను. టెండరు ఆమోదింపబడిన టెండర్ రు. 3 000 సెక్యూరిటీని చెలించవలెను
టెండరులను అంగీకరించినట్లు ప్రకటించబడిన 15 రోజుల లోపల ఏకమొత్తముగా 50 శాతం ధనాన్ని చెల్లించుటకున్నూ, తమ కంట్రాక్టుకు సంబంధించిన బిల్లులలో ఆమోదింపబడిన ప్రతిశాతం నుంచి 5 శాతం మినహాయింపుల ద్వారా మిగతా మొత్తాన్ని చెలించుటకున్నూ టెండరర్ కు ఇవ్వబడును
డిపోను సందర్శించి లోడింగ్, అన్‌లోడింగ్ పాయింట్లను గుర్తెరగవలసినదిగా టెండరర్

నేడే చూడండి

అలంకార్ - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 2.30, 6.00, 9.30
— ఉషా రిలీజ్

19వ సంయుక్త వారం
రాజ్ ఖోసా
"దోస్తీ"
సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్
రాజేశ్ ఖన్నా, ముంతాజ్, బలరాజ్ సాహ్నీ, ప్రేమ్‌నాథ్, కామినీకౌశల్
లత (ఎయిర్ కూలర్) అజంతా సికింద్రాబాద్
పద్మనాభా
రోజూ 3 ఆటలు 3.00, 6.15 9.30
అప్సర - బషీర్‌బాగ్
అలంకార్ - (లాలాగూడ)
— సర్వీ ఎంటర్ ప్రైజెస్ రిలీజ్

నేడే చూడండి

జైజీవన్
విజయలక్ష్మి - అమీర్‌పేట
బాలాజీ చిత్రమందిర్
ముషీరాబాద్
రోజూ 3 ఆటలు 2.30, 6.00, 9.30
నవయుగ

నేడే చూడండి
వి. శాంతారామ్
"బూంద్ జో బన్‌గయే మోతి"
(ఈస్ట్‌మన్ కలర్)

జితేంద్ర ముంతాజ్
జమరుద్ పకాశ్
(ఎయిర్ కండిషన్డ్)
హైదరాబాద్ సంగీత్ హోటల్
కల్పన
వనస్థలిపురం
ఆటలు 3.15 6.30 9.30
విజయ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

అంజలి
రోజూ ఉదయం 10-30 ఆట
"పెళ్ళిసందడి"
కాశీశ్వరరావు, బి. సరోజాదేవి, అంజలి, చలమ్
టికెట్లు: 50 పైసలు, రూ.1/-, 1.40, 1.80

9వ సంయుక్త వారం
కుటుంబాలను వినోదమిచ్చే చిత్రం

బసంత్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
అప్సర - లాలాగూడ
ఆటలు: 2.30, 6.00, 9.30.
రాజరాజేశ్వరి సుందర్
పరేల్ ఖమ్మం మెట్
శ్రీ పద్మ పిక్చర్స్ రిలీజ్

8వ సంయుక్త వారం!

వెంకటేశ్ - హైదరాబాద్
ఎయిర్‌కండిషన్
సెలెక్టు - బోయిగూడ
రోజూ 3 ఆటలు 2.30, 6.00, 9.30
శ్రీదురాకళామందిర్ - పరేల్
అంబేద్కర్ ప్యాలెస్ - ఖమ్మం
నవయుగ

6వ సంయుక్త వారం
రవి చిత్రాన్
"పగ సాధిస్తా"
(తెలుగు)

కృష్ణ, సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, రాజ్‌బాబు, శ్యామ్‌రాజ్, విజయనిర్మల, విజయలలిత, అనిత, సంధ్యారాణి, మణిమాల, సూర్యాదేవి, జ్యోతిలక్ష్మి
దీపక్ హైదరాబాద్ చిత్రాలి సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2.15, 6.30, 9.30
రీగల్ హైదరాబాద్ నరోజ్ పరేల్
3.30, 6.30 9.30
ఆటలు సమయాలలో అడ్వాన్స్ బుకింగ్
— పూర్ణా రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి
మూవీ ఫ్రాడక్షన్స్
"భార్యా భర్తలు" (తెలుగు)
దర్శకుడు కె. ప్రత్యగాత్మ నిర్మాత ఎ. వి. సుబ్బారావు
ఎ. కాశీశ్వరరావు, సుజాత, శోభన్‌బాబు, కృష్ణకుమారి, గిరిజ
సంగమ్ - (ఎయిర్‌కండిషన్డ్) హైదరాబాద్
రోజూ 3 ఆటలు 2.30, 6.00, 9.30
— నవయుగ

రహస్య
ప్రతిరోజూ ఉదయం 10-30 గం.
మొదటిసారి ఉదయం ఆట
భక్త పోతన
కా: ఎస్. వి. రంగారావు, కృష్ణకుమారి, శోభన్‌బాబు, హరనాథ్, అంజలి, వసంతి

నేడే చూడండి
దండమూడి ఫిల్మ్స్
దొంగలో దొర
సంగీతం వి. చంగయ్య బి.ఎ
సంగీతం ఎస్. రాజేశ్వరరావు
కా: కాశీశ్వరరావు, జమున, ఆర్. కాశీశ్వరరావు
సాగర్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30
- లక్ష్మీ రిలీజ్

కమల్ - హైదరాబాద్
నేడే చూడండి
ఉదయం 11-00 గం
తోడికోడళ్ళు
కా: ఎ. కాశీశ్వరరావు, సావిత్రి, కేలంగి, సూర్యకాంతం, రాజనాలతో

నేడే చూడండి
ఎ.వి.ఎస్ వారి
రాము
కా: ఎస్. టి. రామారావు, జమున, కేలంగి, ఎస్.వి. రంగారావు, సూర్యకాంతం, గీతాంజలి
జగత్ (హైదరాబాద్) హైదరాబాద్
రోజూ 3 ఆటలు 2.45, 6.00, 9.15

అప్సర
జూన్ 9, 10, 11 తేదీలు
రోజూ ఉదయం 11-30 ఆట
మాయల మారి
ఎ. కాశీశ్వరరావు, అంజలి, ముక్కామల, శివరావు

నేడే చూడండి
"కిశోర్ మురళీ ప్రొడక్షన్"
"కథానాయిక మొల్ల"
సుమ్మడి వాణిభూషణం, పద్మనాభం, కాశీశ్రీ, గీతాంజలి
సుభాష్ - ముషీరాబాద్
రోజూ 3 ఆటలు 2.30, 6.00, 9.30

నేడే చూడండి
"పడోసన్"
ఈస్ట్‌మన్ కలర్
ప్రభాత్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 3.30, 6.30, 9.30
- రాజశ్రీ ప్రొడక్షన్ లిమిటెడ్ -

లిబర్టీ
జూన్ 9, 10, 11 తేదీలు
రోజూ ఉదయం 11-30 ఆట
మా పదిన
కృష్ణకుమారి, కాంతారావు, సూర్యకాంతం

బసంత్ - హైదరాబాద్
రోజూ ఉదయం 10.30 ఆట
ప్రేమించిచూడు
కాశీశ్వరరావు, జగ్గయ్య, కేలంగి, సుమ్మడి, కాంచన, రాజశ్రీ, సూర్యకాంతం
టిక్కెట్లు: 0.50, 0.75, 1.00, 1.50, 2.00

భారత భూభాగంపై చైనా ఆక్రమణకు నక్సలైట్ల సమర్థన

కరీంనగర్ జూన్ 8 (యు ఎన్ ఐ)

1962లో భారతభూభాగాన్ని చైనా ఆక్రమించుకోవడం సరియైన చర్యేనని మార్క్సిస్టు లెనినిస్టు కమ్యూనిస్టు పార్టీ ఒక తీర్మానంలో సమర్థించింది.

గొప్ప సోషలిస్టు దేశమైన చైనాపై దండయాత్ర జరిపడానికి సాహసించిన భారత దేశానికి అది సరియైన సమాధానమని నాయకులు పేర్కొన్నారు.

చైనా భారత దేశంపై దండయాత్ర జరిపినదనటం గొప్ప సోషలిస్టు దేశమైన చైనాపైన ఆదేశ ప్రజలపైన దుష్ప్రచారం చేయడానికి చేస్తున్న దుష్ప్రయత్నమేనని పార్టీ ప్రకటించింది.

ఈ పత్రాన్ని మే 15 16 తేదీలలో జరిగిన సమావేశంలో పార్టీ ఆమోదించింది. భారత చైనా దేశాల మధ్య పరిహరద్దుగా మెక్ మోహన్ రేఖను బ్రిటిష్ సామ్రాజ్యవాదులు విధించారని దాన్ని ఏ చైనా ప్రభుత్వమూ ఎన్నడూ అంగీకరించలేదని ఆ పత్రంలో పేర్కొన్నారు.

ఆ పత్రాన్ని చారుమజుందార్ సిద్ధపరిచినట్టు తెలుస్తున్నది.

PLAZA
ఫోన్ 73655
గురువారం జూన్ 11వ తేదీన గొప్ప ప్రారంభం
ఆమె జీవితంలో ముగ్గురు పురుషులు ప్రవేశించారు. ఒకరు ఆమెను తీసుకు వెళ్ళడానికి. ఒకరు ఆమెను చేపించడానికి. ఒకరు ఆమెను చంపడానికి
"వన్స్ అపాన్ ఎ టైమ్ ఇన్ ది వెస్ట్"

PARAMOUNT PICTURES PRESENTS
A SERGIO LEONE FILM
ONCE UPON A TIME IN THE WEST
TECHNISCOPE · TECHNICOLOR · A PARAMOUNT PICTURE

రోజూ 3 ఆటలు 3.30 6.30, 9.30
హాస్యరసతరంగిణి ఆడ్రా లుకింగ్ కిలర్.
ఇమనిక్ ఇంటర్ కామ్ ప్రవేశపెడుతున్నాము రేటు రు. 2-00
ఆఖరు 2 రోజులు:
"ఫోర్ రోడ్ బాట్"

సత్యము, అసత్యము మిట సంఘర్షణను కడు సస్పెన్సుగా, నాటకీయంగా ప్రదర్శించిన చిత్రం....
వి. ఆర్. ఫిల్మ్స్
"సచ్చా ఝూటా"
ఈస్ట్‌మన్ కలర్

రాజేశ్ ఖన్నా — ముంతాజ్
బినోద్ ఖన్నా, సర్యాల్ అండ్ జాక్
దర్శకత్వం: సంగీతం:
మన్ మోహన్ దేశాయ్ కల్యాణ్‌జీ ఆనంద్‌జీ
మీ అభిమాన థియేటర్లలో త్వరలో విడుదల కానున్నది
— ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

ఈ నెల 25న కళాశాల సిబ్బంది నిరసన ప్రదర్శన

హైదరాబాద్ జూన్ 8 (ఏ ఎన్ ఎస్)

ఏయిడెడ్, అనుబంధ కళాశాలల అధ్యాపకేతర సిబ్బంది సంఘం ఎయిడెడ్ కళాశాలల సిబ్బంది సంఘం సంయుక్త కార్యాచరణ సమితి సర్వసభ్య సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీ మదూరీ శాలేశ్వర్, సమర్పించిన కేతనాల స్కీములను వెంటనే అమలు పరచవలసిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు.

విద్యాశాఖ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావుతో జరిగిన సంప్రదింపులు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదనే అభిప్రాయాన్ని కూడా ఆయనకు పరిచారు.

సమర్పించిన కేతనాల స్కీములను అమలు పరచడంలో జరుగుతున్న జాప్యాన్ని సంయుక్త కార్యాచరణ మండలి అధ్యక్షుడు శ్రీ పడుగు ప్రసాద్ తివారీ కడిగేశారు.

సిబ్బంది కోర్కెల పరిష్కారానికి ఒక్కడి చేసే నిమిత్తం ఈ నెల 25వ తేదీన విశేష సర్వసభ్య కార్యవర్గ సమావేశం నిర్వహించి నిరవధిక సమ్మెకు ఈ రోజుల్లో జరుపాలని సమావేశంలో తీర్మానించారు.

తెలంగాణా ప్రాంత జైళ్ళసిబ్బందికితక్కువ వేతనాల హెచ్చింపు

హైదరాబాద్, జూన్ 8 (ఏ ఎన్ ఎస్)

తెలంగాణా ప్రాంతంలోని జైళ్ళలో పనిచేస్తున్న దఫేదారు, జవాన్ల వేతనాలను పెంచితున్నట్టు జైళ్ళశాఖ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ పి. బి. పాటిల్ ఏ.ఎన్.ఎస్. ప్రతినిధికి చెప్పారు.

సవరించిన వేతనాలను ముఖ్యమంత్రి ఆమోదించారని, ప్రస్తుతం ఈవిషయం ఆర్థికశాఖ పరిశీలనలో ఉన్నదనీ, ప్రభుత్వ ఉత్తర్వు ఎప్పుడైనా వెలువడవచ్చునని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో జైళ్ళలో పనిచేసే దఫేదారు, జవాన్లు, ఆంధ్రప్రాంతం జైళ్ళలోనివారిద్దరి వేతనాలలో వ్యత్యాసమున్నట్టికి వారితో సమానమైన వేతనాలు ఇవ్వటంలేదని ఈ మధ్య కొందరు ప్రభుత్వానికి వారు విన్నవించారని శ్రీ పి.వి. రావు ఆంధ్రాంధ్రాల నెత్తి పిల్లి మీదనే కూడా ఈవ్యత్యాసాన్ని తొలగించేశారోయి అనేది తిప్పివేతంగా కొంతమంది ఉద్యోగులు కోర్టులో రిట్ దావాలు చేసారనీ, ఆయన తెలిపారు.

అయితే పాటిల్ జైళ్ళ అధికారిగా నియమితులైన కొద్దిరోజుల్లోనే ఈవివక్షను గురించి ప్రభుత్వానికి వివరించారు. ఆయన ముఖ్యమంత్రితో కూడా చర్చించి ఆయన ఆమోదాన్ని పొందారు.

సవరించిన వేతనాలప్రకారం దఫేదార్లకు 90 రూపాయలనుండి 192 రూపాయలు, ఒకటవ గ్రేడు జవాన్లకు 70 రూపాయలనుండి 130 రూపాయలు, రెండవ గ్రేడు జవాన్లకు 62 రూపాయల నుండి పంద రూపాయల స్కేళ్ళు అమలులోకి వస్తాయి ఈస్కేళ్ళు వరంగల్ సిబ్బంది హైదరాబాద్, వరంగల్, విజయవాడ, కొత్తగూడెం, సెంట్రల్ జైళ్ళలోనూ, మహబూబ్‌నగర్ నల్లగొండ, సంగారెడ్డి జిల్లాజైళ్ళలోనూ ఉన్నారు.

గోల్వాల్కర్‌పై కేంద్ర ఉపమంత్రి ఆరోపణ

బొంబాయి జూన్ 8, రాయిటర్

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని నిషేధించటానికి సాక్ష్యాధారాలు అవసరంలేదని, చట్టరీత్యా కార్యకలాపాల పట్టంలో ఒక వివరణ చేసేశ చాలునని కేంద్ర ఉపమంత్రి శ్రీ విద్యాధర్ వాడియా మన్న పత్రికా ప్రతినిధులతో అన్నారు.

యిదివరలో నిషేధం తొలగింపబడినపుడు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం కేవలం సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితమైందని పర్ పంచాలన్ శ్రీ గోల్వాల్కర్ యిచ్చిన వాగ్దానాలను యిప్పుడు ఉల్లంఘిస్తున్నారనీ అందువల్ల రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని నిషేధించటాన్ని సమర్థించగలమని కేంద్ర మంత్రి శ్రీ శుక్లా అన్నారు.

శ్రీ గోల్వాల్కర్ బ్రాంచీ యిచ్చిన వాగ్దానాల ప్రకారం నడుచుకోవడం లేదనటం నిజంకాదని అంటూ మరికొన్ని హామీలతో సంబంధం ఉన్నటు సాక్ష్యాధారాలు లభించాయి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం జమాఖర్చు ఇప్పుడు, శివసేనలు తిప్పుతూ విషయాలు జరుగుతున్నాయని శ్రీ శుక్లా చెప్పారు.

వ్యవసాయదారులలో అశాంతికి కారణం ప్రభుత్వ విధానాలే

కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ప్రకటన

కైకూరి జూన్ 8 (యు ఎన్ ఐ)

కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలు రూపొందించిన విధానాలలో ప్రధానమైన అశాస్త్రీయతల్లనే వ్యవసాయదారులలో అశాంతి నెలకొనడానికి కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రాజేశ్వరరావు పేర్కొన్నారు.

మిరియాల కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు సమావేశంలో మాట్లాడుతూ భూయుద్ధాలు చేసినవారు హరిజనులు పేద్యూలు కులాలవారు భూములు ఆక్రమించుకోవడానికి సహాయం కావాలని దేశవ్యాప్తంగా ఆందోళన జరిపాలని పార్టీ నిశ్చయించిందని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించే ఆర్థిక విధానాలనుబట్టి చూస్తే, దేశంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని, అందువలన ఒకవంక అభివృద్ధి కార్యక్రమాలు సంక్షోభిస్తాయి. మరోవంక దేశంలో నిరుద్యోగ సమస్యలు పెరిగిపోతున్నాయని శ్రీ రాజేశ్వరరావు పేర్కొన్నారు.

వేముల కూర్మయ్య మృతికి సంతాపం

ఆంధ్రభూమి వార్తలు

విజయవాడ, జూన్ 8

కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ వేముల కూర్మయ్య మృతివల్ల దేశంలో హరిజన సేవకుని కోల్పోయినదని శాసనసభ్యుడు శ్రీ ప్రసాదరావు అన్నారు.

ప్రకాశం పంతులు, కాళీపట్నం రామారావు, అయ్యదేవర కాళేశ్వరరావు మొదలైన నాయకులతోపాటు చెందిన శ్రీ కూర్మయ్య తమ జీవితంలో ఎక్కువ భాగం హరిజనోద్ధరణకై కృషి చేసారనీ, ఎన్నోసార్లు జైలుకు వెళ్ళారనీ, ఎన్నో హరిజన పత్రికలను ఏర్పాటుచేసి నడిపించారనీ, ఆయన మృతివల్ల ప్రత్యేకంగా హరిజనులకు తీరనిలోటు ఏర్పడిందనీ శాసనసభ్యుడు శ్రీ టి. వి. ఎస్ చలపతిరావు విచారం వ్యక్తం చేసారు.

శ్రీ కూర్మయ్య మరణం హరిజనులకు, క్రైస్తవ హరిజనులకు తీవ్ర నష్టమని శ్రీ అప్పికట్ల జోసెఫ్ అన్నారు.

హైదరాబాద్: వేముల కూర్మయ్య మరణంతో రాష్ట్రం ఒక దేశభక్తుని కోల్పోయిందని అఖిలభారత హరిజన సేవాసంఘ రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. బి. గౌతమ్ విచారం ప్రకటించారు.

హరిజనోద్ధరణకై వేముల కూర్మయ్య సేవలు మరువరానివని భారతీయ దళిత వర్గాలలోని ప్రధాన కార్యదర్శి శ్రీ జె. హెచ్. క్రిస్టియన్ రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు విధాన పరిషత్తు సభ్యురాలు శ్రీమతి జె. ఎస్. రాజకుమారీదేవి విచారం కలిగించారు.

శ్రీ లక్ష్మీనారాయణ స్వామిదేవాలయంలో ఆసిక ఉపన్యాసాలు

హైదరాబాద్ జూన్ 8

సికింద్రాబాద్ సోమాజిగూడ సిద్ధిలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో ప్రతిరోజు సాయంకాలం 7 గంటల నుండి శ్రీ కాశీపట్ల కాశీశ్వరరావు ఆసికోపన్యాసాలు చేస్తున్నారు.

ఈ కార్యక్రమం ఏప్రిల్ 27 తేదీన మొదలయింది. జూన్ 15వ తేదీ వరకు జరుగుతుంది.

6వ సంయుక్త వారం
నగరంలో ప్రతివారం ఆడుతున్న చిత్రం
ప్రసాద్ ప్రొడక్షన్
ఖిలోన
రామకృష్ణ 35 ఎమ్.ఎమ్
ఎయిర్‌కండిషన్డ్ హైదరాబాద్
సుధ మినర్వా
మాలిబండ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు:
3.00, 6.15, 9.30
సాదియా రాజమహల్
కోఠి హైదరాబాద్ బాల్కా
గుల్జార్ చంద్రకాంత్
లిబర్టీ రాయల్టీ
రాజశ్రీ పిక్చర్స్ ప్రొడక్షన్స్ లిమిటెడ్ రిలీజ్

ప్రభాత్
నేడు, బుధ, గురువారాలు
రోజూ ఉదయం 11-30 ఆట
పరదేశి
కాశీశ్వరరావు, అంజలి, ఎస్.వి. రంగారావు

జయప్రదమైన 14వ సంయుక్త వారం



అశోక్ అమర్
హైదరాబాద్ చిలకలగూడ
రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30 గం.
మరియు
నవీన్ వెంకటలక్ష్మి
(పరేల్) ఖమ్మం
— ఉషా రిలీజ్

విక్రాంతి: ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటవరకు
ఇతర థియేటర్లలో ఆటల సమయాలలో
జూన్ 12వ తేదీ శుక్రవారం నాడు
ఉదయం 11.45కు విడుదల
నేటి క్షణసమస్య అయిన జాతీయ సమైక్యతను బోధించే అపూర్వమైన చిత్రం. ఈ చిత్రాన్ని పన్నాల పిచ్చయ్య ప్రభుత్వం మెప్పుపొందింది.
ఎల్ ఆర్. టి ఫిల్మ్స్
"జహాఁ ప్యార్ మిలే"
(ఈస్ట్‌మన్ కలర్)
నిర్మాత: దర్శకత్వం: సంగీతం: నిర్వహణ:
లేఖ్‌టాండన్ శంకర్ జైకిషన్ అఖ్తర్ ఆలీ
శశికపూర్, పద్మమాలిని, నాజీ, అంజలిక్రిదం, జెబీ రామ్‌నాథ్, హెలెన్, వాజీర్ హుసేన్, సదీగా, కుల్దీప్‌పూర్, జీవన్, నరేంద్రనాథ్ మరు
విక్రాంతి సుధ అజంతా
ఎయిర్‌కండిషన్డ్ హైదరాబాద్ మాలిబండ హైదరాబాద్ సికింద్రాబాద్
12వ తేదీ శుక్రవారం నుంచి 14వ తేదీ ఆదివారం వరకు
రోజూ 4 ఆటలు: ఉదయం 11-45 3-00, 6-15, 9-30
— రాజశ్రీ పిక్చర్స్ ప్రొడక్షన్స్ లిమిటెడ్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి
మూవీ ప్రొడక్షన్స్
"పాండవ వనవాసం"
(తెలుగు)

ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, సుమ్మడి, సావిత్రి, సంధ్య, హేమమాలిని, మాలిని
దర్శకుడు
కె. కామేశ్వరరావు బి.ఎ
నిర్మాత
ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు
డ్రీమ్‌ల్యాండ్ - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 2.00, 6.00, 9.30 గంటలకు
— ఎస్ ఎస్ ఎస్ రిలీజ్

జూన్ 11 గురువారం ఉదయం ఆటతో
బహుమాండమైన విడుదల



కా:- కాంతారావు, చంద్రమోహన్, కాంతారాజు, రాజనాల, బాలకృష్ణ, రాజశ్రీ, జ్యోతిలక్ష్మి, మీనాకుమారి వగైరా
ప్రభాత్ రీగల్ అలంకార్ లక్ష్మి
హైదరాబాద్ కోఠి హైదరాబాద్ సికింద్రాబాద్ పరేల్
అదివారం వరకు 4 ఆటలు: 11-00, 1.30, 6.00, 9.30
— ఉషా రిలీజ్



ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి, శిశు సంక్షేమ మండలి, విశ్వభారతి సంస్థల ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లో నిర్మించిన మిశ్రీలాల్ మంగిలాల్ ప్రసూతి, శిశుసంక్షేమ కేంద్రానికి ఈ నెల 7వ తేదీ గవర్నర్ శ్రీ ఖండూభాయి దేశాయ్ శంకుస్థాపన జరిపినప్పటి దృశ్యం. మంత్రులు శ్రీ రాజనర్సింహ, ఇబ్రాహీంఅలీ అన్సారీ, నిధి కార్యదర్శి ఠాకూర్ హరి ప్రసాద్ చిత్రంలో ఉన్నారు.

క్రీడాభూమి

కృష్ణదేశాయ్ భౌతిక కాయానికి అంత్యక్రియలు

బొంబాయి, జూన్ 8 (యు ఎన్ ఐ)

గత శుక్రవారం నాడు రాత్రి కొందరు వ్యక్తులు మారణాయుధాలతో దాడి జరిపిన ఫలితంగా మరణించిన మితవాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీకృష్ణ దేశాయ్ భౌతిక కాయానికి అంత్యక్రియలు ఉత్తర బొంబాయిలో శనివారం సాయంత్రం జరిగాయి.

శ్రీ దేశాయ్ అంత్యక్రియలకు వేల సంఖ్యలో ప్రజలు, పలువురు నాయకులు హాజరయ్యారు.

కృష్ణదేశాయ్ మృతిపట్ల సంతాప సూచకంగా గిర్ని కామగార్ సంఘం ఇచ్చిన పిలుపు మేరకు దాదార్, లాల్‌బాగ్, పరేల్ ప్రాంతాలలోని అన్నిబట్టల మిల్లులను దుకాణాలను, సినిమా థియేటర్లను మూసివేసారు.

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

శాస్త్రీయ పద్ధతిలో శస్త్ర చికిత్స లేకుండా పూర్ణ ఆరోగ్యాన్ని పొందండి. ఒక్క చెక్ స్పెషలిస్టును సంప్రదించండి.

(20 సంవత్సరాల అనుభవం)

డా॥ రాయ్ (రజిస్టర్డ్ మెంట్ రిజిస్ట్రేషన్)

నీళ్ళవిరేచనం, పురుషుల బలహీనత చికిత్స ద్వారా నయంచేసి కొత్త మైథునశక్తిని, పురుషత్వాన్ని చేకూరుస్తాం. ఎలక్ట్రిక్ చికిత్సద్వారా కూడా నయం చేయబడును.

సంప్రదించు వేళలు ఉ: 8.00 నుండి 1.00 గంట వరకు సా: 4.00 నుండి రాత్రి 9.30 వరకు

రాయ్ మెడికల్ హాల్

మొదటి అంతస్తు పెయింట్ మెరిరోడ్ మనోహర్ టాకీస్ వద్ద. సికింద్రాబాద్

ఫోన్: 72184

(EDWIN)

వర్ల్డ్‌కప్ ఫుట్‌బాల్

ఇంగ్లాండ్‌పై బ్రెజిల్ విజయం

మెక్సికోసిటీ జూన్ 8

1966లో ప్రపంచ సాకర్‌కప్పును విజేతలైన ఇంగ్లండును మాజీ చాంపియన్లు బ్రెజిల్ నిన్న 1-0 గోలుతో ఓడించి క్వార్టర్ ఫైనల్లో తమ స్థానాన్ని పదిలంచేసారు.

అతి ఉత్సాహముగాను, ఆఖరు వరకు పందెహోస్తదనముగానున్న యీ పోటీలో 60వ నిమిషములోపు ఎవరూ గోలు కొట్టలేపోయారు. బ్రెజిల్ జట్టుకు జైస్ గోలును కొట్టాడు కాని ఇంగ్లాండుజట్టు తిరిగి సమానమవుటకు ప్రయత్నించినప్పటికీ లాభించలేదు.

బుధవారము జరుగు పోటీలో ఇంగ్లాండు జెకోస్లోవేకియాను ఓడించిన క్వార్టర్ ఫైనల్సుకు చేరగలదు.

పశ్చిమజర్మనీ 5-2 గోలులతో బల్గేరియాను ఓడించింది. పశ్చిమజర్మనీకి గెర్డుమ్యూలర్ మూడు గోలులు వరుసగా చేసి హాట్‌ట్రిక్ సాధించాడు.

మెక్సికో పెరూ పూర్వదార్‌ను 4-0 గోలుతో ఓడించింది. జేవియర్ వాల్‌డివియా 2 గోలులు మెక్సికో కొట్టాడు.

ఎవ్వరూ ఊహించని విజయాలు స్వీడన్‌తో 1-1 గోలులతో డ్రా అయిన సాకర్‌కప్పు పోటీలో తమ మొదటి పాయింటును సంపాదించారు. ఇంగ్లాండు బ్రెజిల్ పోటీని నిన్న 71,000 మంది ఆత్రంగా చూచారు. ఇంగ్లాండు జట్టు నాయకుడు బాబీమూర్ తన జట్టును అతిధాటిగా నడిపించినప్పటికీ ఓటమి తప్పలేదు.

ప్రపంచ ప్రఖ్యాతి పోరు ఆటగా పేరు పొందిన ఆటలో తన నిపుణత్వాన్ని చూపుటకు కాళ్ళకు దొరకలేదు. పైర్ మాత్రము ఇంగ్లాండు జట్టును చివరివరకు సాధించి తన మన మెత్త గోలుతో బ్రెజిల్‌కు విజయం సాధించాడు.

[సోర్ "పాన్సు" పంతోషం]

నిన్నటి ఆట ముగియగానే పోరు "పాన్సు" జడివానలో కూడా మెక్సికో పురవీధులలో నృత్య సంగీతాలతో కేరింతలు కొట్టుచూ బ్రెజిల్ జట్టును ఆహ్వానించారు.

వీరిప్రదర్శన మూలంగా ట్రాఫిక్ యిబ్బందులు ఏర్పడి పోలీసులకు మంచి పని కలిగింది.

బ్రెజిల్ మెక్సికో అవి కాకు హాస్టళ్లలో వీరుపట్టణంలో ఊరేగారు.

లీగ్‌హాకీ డ్రా

హైదరాబాద్, జూన్ 8

నేడు జింఖానా మైదానంలో ఆరంభ హాకీలీగ్ పోటీలో, ఇ. ఎస్. ఇ. సెంటరు, అకౌంటెంటు జనరల్ అసిసు ఫ్రీ యేవన్ క్లబ్బు చెరొక గోలుతో డ్రా అయినారు

సంపత్‌కుమార్‌కు ఆహ్వానం

హైదరాబాద్, జూన్ 8

ఆంధ్రప్రదేశ్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీ జి ఎమ్ సంపత్ కుమార్‌ను ఆసియా బాస్కెట్‌బాల్ పోటీకి ఇండియా జట్టును నిర్ణయించు కమిటీకి మెంబరుగా ఆహ్వానించారు. ఈయన చండీగఢ్‌లో జరుగు ఈ సెలక్షన్ పోటీలకు రిఫరీగా కూడా ఆహ్వానించారు.

సంపత్ కుమార్ జూన్ 11వ చండీగఢ్‌కు బయలు దేరుతారు.

ఈ సంవత్సరపు ఆసియా గేమ్సు మనిలా, బాంగ్‌కాక్‌లో వరుసబడులలో జరుగుతవి.

ఏ.ఓ.సి. సెంటరుపై గోవాజట్టు విజయం

హైదరాబాదు, జూన్ 8

నేటి నిజాంగోల్డుకప్ ఫుట్‌బాల్ పోటీలో గోవా వాస్కో సోఎస్టు క్లబ్ ఏ. ఓ. సి. సెంటరును రెండు ద్వితీయార్థపు గోలులతో ఓడించి మొదటిసెమీ ఫైనల్సు పోటీలో గెలుపొందింది.

ఏ. ఓ. సి. సెంటర్ ఒక్క గోలు కూడ చేయలేక పోయింది.

ప్రథమార్థములో ఏ ఓ.సి. సెంటర్ గోవాజట్టు ఊరి పట్టారు కాని గోవాజట్టులోపలి ఫార్వర్డు బెర్నార్డు, మాన్సుఎల్ సత్యన్, డొమినిక్ కాటో ద్వితీయార్థములో ఏ. ఓ. సి. సెంటరు గోలును ముట్టడించి రెండు గోలులను కొట్టగా,

ఇరుపక్షముల గోలుకీపర్లు చాలా నాణ్యంగా ఆడి చాల గోలులను కాపాడారు.

2234 గ్రామాలలో నేడు పోలింగ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 8

రాష్ట్రంలోని 21 జిల్లాలలోని 47 పంచాయితీ సమితులలోఉన్న 2234 గ్రామపంచాయితీలలో రెపు పోలింగ్ జరుగుతుంది.

రెపు పోలింగ్ జరగవలసిన వాటి పంచాయితీలలో ఎవరూ నామినేషన్లు వేయనందున ఎన్నికలు జరగడంలేదు. అదేవిధంగా హైకోర్టు నిర్ణయం ఇచ్చిన 58 పంచాయితీలలో కూడా రెపు పోలింగ్ జరుగుదు. రెపుపోలింగ్ జరుగవలసిన 2234 గ్రామ పంచాయితీలలో 979లో ఇప్పటికే ఏకగ్రీవంగా సభ్యుల ఎన్నిక జరిగినందున ఆ గ్రామాలలో సర్‌పంచ్, ఉపసర్‌పంచులను ఎన్నుకోవడం జరుగుతుంది. మిగతా 1412 గ్రామాలలో పంచాయితీల సభ్యులను సర్‌పంచ్‌లను ఉపసర్‌పంచ్‌లను ఎన్నుకుంటారు.

గ్రామపంచాయితీ ఎన్నికలలో రెపు జరిగే రెండవ విడత పోలింగులో 184 గ్రామాలు విశాఖపట్టణంజిల్లాలోనివి. నెల్లూరు నెల్లూరు జిల్లాలోనిగూడూరు, కర్నూలు జిల్లాలోనిపుడిమళ్ళ భద్రవరం అనిలా బాద్ జిల్లాలోని లక్ష్మీపేట సమితులలోని షెడ్యూల్డు ప్రాంతాలలో ఉన్నాయి. వీటిలో 77 పంచాయితీలు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున సర్‌పంచులు ఉపసర్‌పంచులను మిగతా 107 గ్రామాలలో గ్రామపంచాయితీ సభ్యులతో పాటు సర్‌పంచ్, ఉపసర్‌పంచులను ఎన్నుకుంటారు. మిగతా 107 గ్రామాలలో గ్రామపంచాయితీ సభ్యులతో పాటు సర్‌పంచ్, ఉపసర్‌పంచులను ఎన్నుకుంటారు.

ఎన్నికల నోటీసులు రూపొందిన పరిస్థితిలోనున్నప్పటికీ మహబూబ్‌నగర్ సమితిలోని మానికొండ, ఆత్మకూరు పరిధిలోని పడమటి ఆముదాలపల్లి సమితిలోని మొగిగోళ్ళలు పంచాయితీలలో సర్‌పంచుల ఎన్నిక జరుగలేదు. కారణాలు తెలియరాలేదు.

12వ తేదీన ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

హైదరాబాదు, జూన్ 8

ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి ఈ నెల 12వ తేదీన ఢిల్లీ వెళ్ళతారు. ఆయన 16వ తేదీన తిరిగి వస్తారు.

లోక్‌తాంత్రిక్ దళ్ సభ్యులకు నిజలింగప్ప విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 8 (పి.టి.ఐ)

బీహార్ రాష్ట్రంలో సమ్మిళితమైన ప్రభుత్వాన్ని తిమ్మ పార్టీ ఏర్పాటుచేయడానికి సహకరించవలసినదిగా ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్ నిజలింగప్ప నిన్న శ్రీ బోలాప్రసాద్ శాస్త్రి నాయకత్వానికల మాజీ లోక్‌తాంత్రిక్ సభ్యులకు కోరారు.

తిరుపతి లాడ్జింగ్‌లో రిక్షావాలా హత్య

తిరుపతి, జూన్ 8 (పి.టి.ఐ)

స్థానిక లాడ్జింగ్‌లో కొంత మంది వ్యక్తులు ఒక రిక్షా డ్రైవరును కొట్టి చంపివేయడము నిన్న సాయంత్రం జరిగింది. సంఘటనలో నిన్న రిక్షా డ్రైవరుగా పనిచేస్తున్న రిక్షా డ్రైవరు మరియొక వ్యక్తి వార్త పట్టణంలో వ్యాపించిన వెంటనే అనేక మంది రిక్షా డ్రైవరు అలాడ్జింగ్ పై దాడి జరిపి ఒక కారుతో సహా చాలా ఆస్తిని నష్టపరిచారు.

డ్రైవరు మృతిచారు. శవపరీక్షకు ఆసుపత్రికి తీసుకెళ్ళారు.

పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు జరుపుతున్నారు.

ఉద్యోగం

ప్రముఖ దినపత్రికకు మార్కెటింగ్ బ్యూరోలు నియామకంలో నైపుణ్యం కలిగిన వారు కావలెను. జీతం గంటకు కావలెను. మీరు రాయలసిన బాక్స్ నెం 19 కి రాసి ఆంధ్రభూమికి దరఖాస్తులు పంపవలెను.

ఉపఎన్నికప్రచార సంరంభం

(1వ పేజీ తరువాయి)

కలుపడానికి సిద్ధంగా ఉన్నదని డాక్టర్ ఎం. చెన్నారెడ్డి అమీర్‌పేట ఎలక్షన్ కమిటీ సమావేశంలో చెప్పారంటూ శ్రీ అబ్దుల్ బారీ ప్రభృతులు చేసిన ఆరోపణను టి పి ఎస్, వైస్‌చైర్మన్ శ్రీ ఎ మదన్ మోహన్ ఖండించారు అనవసరమాటలను అన్నట్టుగా ప్రచారం చేయడం బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ పోషణలోఉన్న వృత్తి గా జకీయ వాదుల కొత్త ఎత్తుగడ అని ఆయన అన్నారు "తామీ రామిలతో" ఇంకా ఇతర ప్రతిపక్షాలు టి పి ఎస్‌లో అంతర్భాగంగా ఉన్న విషయం వీరికింకా తెలియనట్టున్నదని ఆయన అన్నారు.

తెలంగాణలో శతాబ్దాలుగా ఉంటున్న మతిసామరస్యాన్ని ఇట్టిబాధ్యతారహిత ప్రకటనలవల్ల భంగపరిచరాదని ఆయన అన్నారు.

ఆయా కాలేజీల విద్యార్థి నాయకులు శ్రీయుతులు ఎన్. రాధాకృష్ణ, వి విద్యాసాగర్‌రావు, ఎస్. కృష్ణారెడ్డి, సి. నేనారెడ్డి, పి. కేవన్ రెడ్డి (ఇంజనీరింగ్ కాలేజి) పి. కేవన్ రెడ్డి (యూనివర్సిటీ కాలేజి) డి బహార్లాల్ (వాణిజ్య శాస్త్రం) పంపిన ప్రకటనలో శ్రీ సాంబయ్య హత్యను ఖండించారు. శ్రీ వాంఛిస్తున్న గెలిపించాలని వోటర్లను కోరారు.

ప్రజలు అధిక సంఖ్యలో టి పి ఎస్ పక్షాలకు మద్దతు తుడడం అధికార కాంగ్రెసు దౌర్జన్యాలను ఎదుర్కొనడానికి వారి సంకల్పాన్ని వెల్లడిచేస్తున్నారని డాక్టర్ ఎం చెన్నారెడ్డి నిన్న తుత్యాలమ్మ సడిపద బహిరంగసభలో అన్నారు.

శ్రీమతి శాంతాబాయి మహిళా కార్మికులలో పతేనగర్, కుమ్మరి గూడా, శివజీనగర్, నాసలబావి ప్రాంతాలలో పాదయాత్రి చేశారు.

జనసంఘ ప్రచారం

జనసంఘ అభ్యర్థి శ్రీ ఎ లక్ష్మీనారాయణ నేడు శ్రీయుతులు కొత్తరాములు చందాలక్ష్మీనారాయణ, వేంకట్రామయ్య, శ్రీ వి రామారావు ఎం. ఎల్. సి. ప్రభృతులతో కలసి సికింద్రాబాదు జవహర్ నగర్ కాలనీ, తుమ్మలబస్తీలో ఇంటింటికి వెళ్ళి వోటర్లను వ్యక్తిగతంగా కలుసుకున్నారు. పశ్చిమజనసంఘ అధ్యక్షులు శ్రీ తరన్ లాల్ విజయవ్యాయ ప్రచారాలు ప్రాంతంలోని వివిధ సభలు సమావేశాలలో ప్రసంగిస్తూ పలు విధానాలు వివరించారు.

సూరి ప్రకటనపై స్పష్టీకరణ

విద్యార్థి నాయకుడు శ్రీ పి. జె సూరి ప్రకటనను శ్రీ పట్టాల సూర్యప్రకాశరావు నేడు ఖండిస్తూ తాను పోటీ నుండి విరమించుకోవడం లేదని వరంగల్ పేరును తాను ఉపయోగించుకోవలసిన ప్రశ్న లేదని స్పష్టం చేశారు. వి ఎం. సి. ఎ. జూనియర్ కాలేజి యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎ సాయి బాబా శ్రీ సూర్యప్రకాశరావును బలపరిచారు.

శ్రీ పి. జె సూరి నేడు ఒక ప్రకటనలో వామపక్షాన్ని గెలిపించవలసినదిగా వోటర్లను కోరారు. తెలంగాణ విద్యార్థి కార్యాచరణసమితి సభ్యుడు శ్రీ కె. ఎం ఆరిఫుద్దీన్ కూడా శ్రీ వాంఛిస్తున్నను బలపరుస్తూ ప్రకటన చేశారు.

శ్రీ ఎ నరేంద్ర నాయకత్వంలో కార్యకర్తల బృందం రింగ్‌రోడ్ బజార్, కిలాపేగూడా, పార్కులేక్ లలో ప్రచారంచేశారు. శ్రీ శ్రీనివాసరావు, శ్రీ బహదూర్ మల్, శ్రీ ఓంప్రకాశ్, శ్రీ రాజకుమార్ తీర్థాభాంతాలలో తిరిగారు. శ్రీ రామారావు శ్రీ బంగారు లక్ష్మణ్ నాయకత్వంలో మరో బృందం చింతలబస్తీ, పంజగుట్ట, అమీర్‌పేట, బల్కంపేటలో డిల్లీ పబ్లిక్ స్కూల్ సభ్యులు శ్రీమతి శశికామన్, శ్రీమతి పద్మావతి వర్ధని నాయకత్వంలో మహిళాబృందం సికింద్రాబాదులో ఇంటింటికి వెళ్ళి వోటర్లను కలుసుకున్నారు.

శంకరయ్యకు నగర ప్రజాసమితి సమరన

తెలంగాణ ప్రజాసమితి నగర శాఖ పక్షాన శ్రీయుతులు పి. ఎల్ల ప్పు డాక్టర్ ఎస్. ఎ పి సోల్కర్, ఎం. పి. గణేశ్ రావు ఒక ప్రకటనలో శ్రీ శంకరయ్యను బలపరిచారు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నందుకు వారు తమ హర్షం ప్రకటించారు.



- ఆధునికమైన ఆకర్షణతో డీలక్స్ రూపము కలది.
- పూర్తిగా డయికాస్టు చేయబడింది. బరువులో తేలికైనది. రూపం అధునాతనమైనది.
- అధునాతన ఉత్పత్తి పద్ధతుల మూలంగా పనిచెయ్యటంలో ఎటువంటి లోపాలూ వుండవని హామీ. మెరుగైన నాణ్యత.
- విద్యుతుకు సమకూర్పులకు అనుకూలమైనది.

కొత్త రెగ్యులేటర్‌తో



- సరికొత్త డిజైనతో అధునాతన రూపము కలది.
- అనుకూలమైనవైరు అమరికలు కలది.
- ఏవైపు అయినాసరే పనిచేసేందుకు అనువైన రోటరీ స్విచ్.
- చల్లటి పనికి చోకు కాయిల్‌తో వుండినది.

ఓరియంట్ పంకా

రెండు సంవత్సరాలపాటు గ్యారంటీ

ఓరియంట్ జనరల్ ఇండిస్ట్రీస్ లిమిటెడ్., కలకత్తా-54.

ASP/OG/374

డిస్ట్రిబ్యూటర్లు మైసూరు, గోవాకు, హిందుస్థాన్ డిలర్స్ లిమిటెడ్ కంపెగౌడరోడ్, బంగుళూరు-9. ఫోన్ 7021 2 ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంచీలు, తెలంగాణ ప్రాంతానికి 9-3-539 మలాన్ బజార్, హైదరాబాద్ ఫోన్ 43455 పూర్వపు ఆంధ్రప్రాంతానికి రామగోపాల్ వీధి, విజయవాడ ఫోన్ 5691.

జంటనగరాల పౌరులారా!

మీరు ఆశాభంగం పొందవలసిన అవసరం లేదు.

ప్రభాత్ సర్కస్

జంటనగరాల్ని విడిచి వెళ్ళిపోవడంలేదు.

ప్రేక్షకుల రద్దీ ఎక్కువగా వున్నందువలనూ-
పురజనులు కోరుతున్నందువలనూ

సికిందరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌కు

మేము మారుచున్నాము

వర్షాలానికి బాలా అనువైన ప్రదేశం

మా సరికొత్త వాటర్ ప్రూఫ్ టెంట్‌లో వర్కస్ ఫీట్లు చూచి ఆనందించండి

PRABHAT CIRCUS

11-6-70 తేదీ సాయంత్రం 6-30కు

ప్రారంభం

రెడ్‌గ్రౌండ్—సికిందరాబాద్‌లో

ఫోన్ నంబరు: 76000

రోజూ 2 ఆటలు: 6-30. 10-00.

ప్రతి శని, ఆదివారం మధ్యాహ్నం 3-00 గంటలకు మ్యాట్నీ షో

ప్రభాత్‌సర్కస్ వారి ప్రత్యేక ఫీట్లు

మీరిదివరకెన్నడూ చూడని....సైకిల్ పై ఏనుగు పయనం
మీరిదివరకెన్నడూ చూడని....బాలికచే జీప్ జంప్
మీరిదివరకెన్నడూ చూడని....40 అడుగుల ఎత్తుగల తాటిపై పులి నడుచుట
మీరిదివరకెన్నడూ చూడని....ఒక కాలుపై ఏనుగు నిలబడుట
మీరిదివరకెన్నడూ చూడని.... కేటీ లేకుండా హైటెపీజ్ ఫీట్లు

ప్రభాత్ సర్కస్

టికెట్లు: రూ: 4.00, 3.00, 2.00, 1.00.

3 మరియు 8 సంవత్సరాల క్రిందట నయస్సుగల పిల్లలకు హాఫ్ టికెట్ లు

ఉ: 8-00 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు

రు: 4, 3, క్లాసులకు అడ్వాన్స్ బుకింగ్

(IZRA)

Printed by K. R. Pattabhiram at the Prophet of the Chronicle Press 36, Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry

beensons/2868/1 TEL

మీరు త్రాగే కాఫీ చిక్కగా, కమ్మగా, స్ట్రాంగ్‌గా మరియు క్షణంలో కావాలంటే...

BRU

మీకు కావల్సింది అదే

బ్రూ వల్ల మీకు ఖర్చు తగ్గుతుంది. అంటే సరసమైన ధర. వాడేటప్పుడు వృథాకాదు. మీ కుటుంబానికి దాన్ని మించినది లేదు. ఆకర్షవంతమైన గాజు జాడీలో లభిస్తోంది. ఈ జాడీలను మళ్ళీ వాడుకోవచ్చు.



బ్రూ రుచి, సువాసన సాటిలేనిది. మీ అతిథులకు అతి మధురమైన ఉత్తర అనుభవం.

చిక్కని, స్ట్రాంగ్ కాఫీ చికరీ బ్లెండ్ క్షణంలో తయారౌతుంది! సేద దీర్చి, ఉల్లాసాన్నిచ్చుటలో దాన్ని మించినది లేదు.

బ్రూక్ బాండ్ బ్రూ ఇన్‌స్టంట్ కాఫీ చికరీ బ్లెండ్